జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 276 | హైదరాబాద్, జులై 26 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# దళితబంధు కార్యక్రమం కాదు.. ఇదో ఉద్యమం: కేసీఆర్



హైదరాబాద్, జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ దళితబంధు కేవలం కార్యక్రమం కాదని.. ఉద్యమమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ దళితబంధు కార్యక్రమంపై హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన దళితబంధువులతో ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలతో పాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ హుజూరాబాద్ ప్రతినిధులు సాధించే విజయం మీదే.. యావత్ తెలంగాణ దళితబంధు విజయం ఆధారపడి ఉందన్నారు. అందరూ ఆ దిశగా దృఢ నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒక్కడితో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం.. భారత రాజకీయ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించినట్లు గుర్తు చేశారు. ప్రతీ విషయంలో ప్రతీప శక్తులు ఎప్పుడూ ఉంటాయని.. తాను నమ్మిన ధర్మానికి కట్టుబడి ప్రయాణం కొనసాగించినప్పుడే విజయం సాధ్యమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషితో దళిత సమాజంలో వెలుతురు ప్రసరించిందన్నారు. మనిషిపై మనిషి వివక్ష చూపే దుస్థితి గురించి.. సెంటర్ ఫర్ సెబాల్టర్న్ స్టడీ ద్వారా అధ్యయనం చేసినట్లు చెప్పారు. దళితవాడల్లో ఇప్పటికే నమోదైన పరస్పర కేసులను పోలీస్‌స్టేషన్లలో రద్దు చేసుకోవాలని సూచించారు. పరస్పర సౌభ్రాతృత్వాన్ని పెంచుకోవాలని, అప్పుడే మన విజయానికి బాటలువడుతాయన్నారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన 412 మంది దళితబంధువులతో పాటు 15 మంది రీసోర్స్ పర్సన్లు, అధికారులు పాల్గొన్నారు.



## కొత్త నోట్ల ముద్రణా.. ఆ ఊసే లేదు.. నిర్మలమ్మ కుండబద్ధలు!

న్యూఢిల్లీ,జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాణాంతక కరోనా మహమ్మారి వల్ల నెలకొన్న ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు కొత్తగా నోట్లను ముద్రించే ఆలోచనేదీ లేదని కేంద్రం కుండబద్ధలు కొట్టింది. కరోనాతో తలెత్తిన సంక్షోభం నుంచి బయట పడటానికి నోట్లను ముద్రించే ఆలోచన ఉందా? అని సోమవారం లోక్‌సభలో సభ్యులు ప్రశ్నించారు.దీనిపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జవాబు ఇచ్చారు. కొత్త నోట్లు ముద్రించే ఆలోచనే ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. కరోనాను నియంత్రించడంతోపాటు ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునిచ్చేందుకు, ఉపాధి అవకాశాలకు రక్షణ కల్పించడానికి కొత్త నోట్లు ముద్రించాలని కేంద్రానికి ఆర్థిక వేత్తలు ఇటీవల సూచించారు.కరోనాతో తలెత్తిన సంక్షోభ పరిష్కారానికి కొత్త నోట్లను ముద్రించడం కాదని ప్రభుత్వం భావిస్తున్నదని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.కరోనా వల్ల గత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 7.3 శాతానికి కుదించుకుపోయిందన్నారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తమ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు.



## పెగాసస్ స్పైవేర్.. విచారణకు ఆదేశించిన బెంగాల్ సీఎం మమత

కోల్‌కతా,జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: పెగాసస్ స్పైవేర్ వివాదంపై విచారణకు ఆదేశించింది పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. దీనికోసం ప్రత్యేకంగా ఓ ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఇందులో రిటైర్డ్ జడ్జిలు జస్టిస్ ఎంవీ లోకూర్, జస్టిస్ జ్యోతిర్మయ్ భట్టాచార్య ఉన్నారు. ఈ ప్యానెల్ రాష్ట్రంలో పెగాసస్ ఫోన్ హ్యాకింగ్‌లపై విచారణ జరపనుంది. ఈ ఫోన్ హ్యాకింగ్‌కు గురైన వాళ్ల జాబితాలో మమత మేనల్లుడు, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ కూడా ఉన్నారన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో మమతా దీనిపై విచారణకు ఆదేశించడం గమనార్హం. ఫోన్ హ్యాకింగ్, దానిని ఎలా చేశారన్నదానిపై విచారణ జరగాలి. ఇది ఇతరులను కూడా మేల్కొల్పుతుందని భావిస్తున్నాను. దీనిపై న్యాయమూర్తులు సాధ్యమైనంత త్వరగా విచారణ ప్రారంభించాలి. బెంగాల్‌లో చాలా మంది ఫోన్లు ట్యాపింగ్‌కు గురయ్యాయి అని ఆమె అన్నారు.

## సింగరేణిలో పదవీ విరమణ వయసు 61 ఏళ్లకు పెంపు



హైదరాబాద్,జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: సింగరేణి అధికారులు, కార్మికులకు యాజమాన్యం శుభవార్త చెప్పింది. పదవీ విరమణ వయసును 61 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. సోమవారం జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సీఎండీ శ్రీధర్ తెలిపారు. వయసు పెంపు నిర్ణయం ఈ ఏడాది మార్చి 31 నుంచి అమలులోకి రానుందని చెప్పారు. ఈ నిర్ణయంతో మార్చి 31 జూన్ 30 మధ్య పదవీ విరమణ చేసిన వారికి మళ్లీ ఉద్యోగాలు వస్తాయని.. 43,899 మంది అధికారులు, కార్మికులకు లబ్ధి చేకూరుతుందని సింగరేణి సీఎండీ శ్రీధర్ తెలిపారు.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పదవీ విరమణ వయసును పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పెళ్లయిన, విడాకులు పొందిన కుమార్తెలకూ కారుణ్య నియామకాల్లో అవకాశం దక్కనుంది. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగాల్లో 10శాతం ఈబీసీ రిజర్వేషన్ల అమలుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపినట్లు సీఎండీ చెప్పారు. సింగరేణిలో అన్ని ఉద్యోగాలకు లింగబేధం లేకుండా అవకాశాలకు అనుమతికి సమావేశం ఆమోదం తెలిపినట్లు వివరించారు.

## విపక్ష నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్, జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:విపక్ష నేతలపై తెలంగాణ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్ష నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. తాను భూములు కబ్జా చేసినట్టు ఆరోపణలు చేస్తున్నారని ఇంద్రకరణ్‌రెడ్డి మండిపడ్డారు. తాను కబ్జాలు చేసినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టంగా చెప్పారు.

## మీరాకు అపూర్వ స్వాగతం..

# పోలీస్ శాఖలో ఉన్నతోద్యోగం!



దిల్లీ, జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:టోక్యో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచిన వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను స్వదేశానికి చేరుకున్నారు. దిల్లీ విమానాశ్రయంలో అడుగుపెట్టిన ఆమెకు ఘన స్వాగతం లభించింది. అభిమానులు 'ఇండియా.. ఇండియా.. భారత్ మాతాకీ జై, వందేమాతరం' వంటి నినాదాలతో విమానాశ్రయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.టోక్యో నుంచి దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం మీరాబాయి చాను ఆర్టీ– పీసీఆర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మీరాబాయి చాను మాట్లాడుతూ.. ఈ సవాల్‌ను ఎదుర్కొనేందుకు 2016లోనే కోచ్‌తో కలిసి ప్రిపరేషన్ ప్రారంభించానన్నారు. రియో ఒలింపిక్స్ తర్వాత ట్రైనింగ్ పద్ధతిని కూడా మార్చుకున్నానన్నారు. గత ఏడేళ్లలో అంకితభావంతో కృషిచేసినట్టు వివరించారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఒలింపిక్స్ కలను సాకారం చేసుకొనేందుకు ఎంతో కష్టపడ్డానని, ఎన్నో త్యాగాలు చేశానని మీరా గుర్తు చేసుకున్నారు.

**పోలీస్ శాఖలో ఉన్నతోద్యోగం..!**
మరోవైపు, టోక్యో ఒలింపిక్స్‌లో రజతం సాధించి దేశాన్ని, రాష్ట్రాన్ని గర్వపడేలా చేసిన మీరాబాయి చానుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గౌరవం కల్పించింది. మణిపూర్ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉన్నతోద్యోగిగా నియమించింది. ఆమెను అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (స్పోర్ట్స్)గా నియమించాలని నిర్ణయించినట్టు సమాచారం. రజతం సాధించిన రోజే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.కోటి రివార్డును మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్‌సింగ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, మంచి ఉద్యోగం ఇచ్చి సర్‌ప్రైజ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం మీరాబాయి చాను రైల్వే శాఖలో టీసీగా పనిచేస్తున్న విషయం తెలిసిందే.

## ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న వరద



నిజామాబాద్,జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్టులోకి ప్రస్తుతం 16,590 ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 1090.20 అడుగుల (85.910 టీఎంసీలు) నీటి నిల్వ ఉంది. ప్రాజెక్టు నుంచి ఆవిరి, లీకేజీ రూపంలో 617 క్యూసెక్కులు పోతున్నదని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కాకతీయ కాలువకు 8 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. మిషన్ భగీరథ తాగునీటి అవసరాల కోసం 152 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు. ఈ సీజనులో ఎగువ ప్రాంతాల నుంచి మొత్తం 115.456 టీఎంసీల వరద వచ్చిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## బీజేపీకి మరో షాక్.. మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి రాజీనామా



హైదరాబాద్,జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో బీజేపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. కీలక నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. మాజీమంత్రి, బీజేపీ నాయకుడు ఇనుగాల పెద్దిరెడ్డి ఇవాళ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఇవాళ ఆయన తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు పంపారు. పార్టీలో కొనసాగేందుకు మనసు అంగీకరించడం లేదని, మారిన రాజకీయాల దృష్ట్యా పార్టీలో కొనసాగలేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం పై నిరసన చెపడుతాం: గెల్లి జయరామ్ యాదవ్



బెల్లంపల్లి జూలై 26 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మండలం లో ప్రభుత్వ భూములు కబ్జా పై నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 28 న బెల్లంపల్లి రెవెన్యూ కార్యాలయం ఎదుట శాంతి యుత నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరామ్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలో కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఇన్వెంటరీ రికార్డ్ ద్వారా బెల్లంపల్లి రెవెన్యూ అధికారుల వద్ద సమాచారం వున్నా బెల్లంపల్లి పట్టణం నుండి జాతీయ రహదారి వెళ్ళటం , మెడికల్ కాలెజి /ఫుడ్ ప్రాసెసింగ్ వస్తున్నదని ఆశలు ఉండటం తో ప్రభుత్వ భూములను కబ్జాచేస్తూ అమ్ముకుంటున్నారని, విషయాలు తెలిసి కూడా సంబంధిత ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ యదేచ్ఛగా కోట్లాది రూపాయలకు అమ్ముకుం టున్నారని వారిపై ఫిర్యాదు చేసిన కోర్టు ద్వారా సమాచారం అందించిన చర్యలు తీసుకోక పోవడం పై ఈనెల 28న అధికారుల తీరుకు నిరసనగా నిరసన కార్యక్రమం చేయడానికి నిర్ణయించామని ఆయన అన్నారు.

## త్వరలోనే సీఎం పిఎఫ్ చిట్టీలు బ్యాలెన్స్ వివరాలు అందిస్తాం: బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మలరాజ్ శ్రీనివాసరావు



బెల్లంపల్లి జూలై 26 ప్రజా పాలన ప్రతినిధి:త్వరలోనే బెల్లంపల్లి ఏరియాలోనికాంట్రాక్ట్ కార్మికులకు ప్రావిడెంట్ పండు బ్యాలెన్స్ వివరాలను త్వరలో అందించడానికి కృషి చేస్తామని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీ మాల్రాజు శ్రీనివాస రావు అన్నారు.సోమవారం నాడు గోలేటి సి హెచ్ పీ లో హరితహారం కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు శ్రీ మాల్రాజు శ్రీనివాస రావు ను కాంట్రాక్ట్ కార్మికులు కలిసి గత నాలుగు సంవత్సరాలుగా మాకు వేతనంలో రికవరీ అవుతున్న ప్రావిడెంట్ ఫండ్ కు సంబంధించిన వివరాలను అందించాలని కోరారు. గతంలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్ వివరాలు తెలిపడం లేదని వాపోయారు. అవసరానికి లోను పెట్టుకుంటే ఇచ్చే విధంగా కూడా చూడాలని వారు ఆ యానను కోరారు.దీనికి స్పందించిన టీబీజీకేఎస్ నాయకులు త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, ఫిట్ కార్యదర్శి మేరుగు రమేష్, నాయకులు మహేందర్, సంపత్, మురళి కృష్ణ, వీరస్వామి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## సగరులను సంచార జాతిగా గుర్తించాలని జాతీయ బిసి కమీషన్ కు వినతి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ సగర (ఉప్పర) కులాన్ని సంచార జాతిగ గుర్తించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ జాతీయ బిసి కమీషన్ కు విన్నవించింది. సోమవారం సగర సంఘం రాష్ట్ర ఆధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీ లోని జాతీయ బిసి కమీషన్ ఛైర్మన్ డాక్టర్ బగ్వాన్ లాల్ సయిని, సభ్యులు తల్లోజు ఆచారిలను సగర సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు కలిసి సగరుల వాస్తవ స్థితిగతులను వివరించారు. ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సగరులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నిర్మాణ రంగం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న సగరులు దేశ దిమ్మరులని గతంలోనే అనంతరామన్ కమిషన్, మురళీధర్ రావు కమిషన్ లు తేల్చి చెప్పారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఆర్థికంగా వెనుకబాటుకు లోనవుతూ దుర్భర జీవితాలు కొనసాగిస్తున్న సగరులను ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సగరులకు మరింత అన్యాయం జరుగుతుందని వివరించారు. సగరులను బిసి 'డి' నుంచి బిసి 'ఎ' లోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపారసులు జారీ చేయాలని కోరారు. అందుకు జాతీయ బిసి కమీషన్ ఛైర్మన్, సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపారసులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర తోపాటు జాతీయ లవాన్కర్ సమాజ్ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చాతిరి వెంకట్రావ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాదికారి నలుబాల బిక్షపతి సగర, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర తదితరులు ఉన్నారు.

## రాజేందర్ పాదయాత్ర...బీజేపీ నేతలు



నెల్లికుదురు జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణఅసలు సిసలైన ఉద్యమ రథసారథి మాజీ మంత్రి బీజేపీ నేతఈటల రాజేందర్ హుజురాబాద్ లో చేపట్టిన పాదయాత్రలో సోమవారం నెల్లికుదురు మండల బిజెపి నేతలతో పాటు జిల్లా నాయకులు పాల్గొని ఈటెల తో పాటు పాదయాత్ర చేశారు.పాదయాత్రలో పాల్గొన్న వారు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజురామచంద్ర రావు,మండల అధ్యక్షులు కారు పోతుల చంద్రమౌళి గౌడ్,బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్లాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు ప్రధాన కార్యదర్శులు పంజాల దేవరాజ్ గౌడ్, ఎడ్ల మహేష్,మైనారిటీ మోర్చా అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా,నాయకులు బైరు పటేల్ రవి గౌడ్, గట్టు ప్రభాకర్ గౌడ్,ముత్యాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్య సంస్థల గుర్తింపు రద్దు చేయాలి

మంచిర్యాల బ్యూరో, జూలై 26,ప్రజాపాలన :అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్య సంస్థల గుర్తింపు రద్దు చేయాలని , సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను వేదిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం లక్షెట్టిపేట్ మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రైవేట్ విద్యసంస్థల యాజమాన్యాలుఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కరోనా సమయాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఏలాంటి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఫీజుల గురించి ఇబ్బంది పెట్టవద్దని ఇచ్చిన జీవో నెంబర్ 46 ను ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలాల్లో, పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో అమలుకావడం లేదని అన్నారు.పాఠశాలలు పూర్తిగా నడవకున్నా గత సంవత్సరం ఫీజులు చెల్లించారని పట్టుబడుతున్నారని , ఫీజులు ఇచ్చుకోలేని వారికిలేకపోతే ఆన్లైన్ తరగతులకు నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. దింతో విద్యార్థులను ఆన్లైన్ తరగతులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు..అదే విధంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యలు 10వ తరగతి పాసైన విద్యార్థుల డాటా అక్రమంగా సేకరించి టెలికార్లు పెట్టుకొని తల్లిదండ్రులకు రోజుకు పది సార్లు ఫోన్ చేసి మా కాలేజీలో చేరాలంటూ కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలి.ఇతర ఏ ఫీజులు చెల్లించవద్దు అంటూ మోసపూరిత మాయమాటలు చెప్పి విద్యార్థులను ప్రలోభాలకు గురి చేస్తు ఇంటర్మీడియట్లో అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు.

**మండల తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ**



ఈ కార్యక్రమంలోఎన్ఎఫ్ఐ నాయకులు ఎస్.సంతోష్,నవీన్ మరియుడివైఎఫ్ఐ మండల కన్వీనర్ మందపల్లి మహేష్, మండల కో కన్వీనర్ అడ్లూరి హరీష్ కుమార్,పాల్గొన్నారు

## డప్పు... చెప్పు... కళాకారులకు పింఛన్ల ఇవ్వాలని బిజెపి నేతలు నిరసన



బాలాపూర్: జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: దళితులకు పథకాల రూపంలో మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కెసిఆర్ అని బిజెపి రాష్ట్ర నాయకుడు కోప్ప భాష పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం ముందు బడంగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్ ల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుండె నాగార్జున బాబు, జేడీ కుమార్ ఆధ్వర్యంలో డప్పు... చెప్పు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా,రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి అందరూ సోమవారం నాడు ఎమ్మార్వో ఆఫీస్ ముందు సుమారు నాలుగు గంటల సేపు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు మాట్లాడుతూ..... ఎన్నికలప్పుడే కెసిఆర్ కు రకరకాల పథకాలు గుర్తుకొస్తాయనీ, దళితులను పూర్తిగా మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఎంతో మంది ఉద్యమకారులు వల్ల తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరచుకొని, దొర... చేతిలో పెట్టినట్లు ఉందని తెలంగాణ ప్రజలందరూ వ్యక్తపరుస్తున్నారు అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటల్లో పూర్తిగా అసత్యాలతో కూడుకున్న వ్యవహారమని, జరిగే ఎన్నికలలో హుజూర్బాదులోనీ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడేళ్లు గడిచిన అసెంబ్లీలో చెప్పిన మాటలు... కులవృత్తుల వారికి చెప్పులు కుట్టుకునే కార్మికులకు నెలకు 5000రూ పింఛన్ ఇస్తానని, అదే విధంగా డబ్బులు కొట్టుకుని కళాకారులకు కూడా ఐదు వేల రూపాయల పింఛన్ ఇస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. ఈనాటికి దళితులను గుర్తించలేకపోయారని అన్నారు. 50 ఉప్ప కులాలను కెసిఆర్ వాడుకుంటున్నారు, కానీ వారికి (దళితులకు) ఆ కళాకారులకు ఎలాంటి ఉపయోగం లేదని తెలుసుకో పోతున్నారని చెప్పారు. కెసిఆర్ చేస్తున్న మోసాలను .... యువ మోర్చా అధ్యక్షులకు, ప్రతి డివిజన్లో, నియోజకవర్గాల్లో, ప్రజలకు వివరించగలరని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చేవ శ్రవణ్, గడ్డం వెంకటేష్, సుల ప్రభాకర్, కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చేరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాచ్చిగాళ్ల రమేష్, ఎస్సీ జిల్లా కార్యదర్శి కుంటి భాస్కర్, కోశాధికారి చిత్రం నరేష్, బీజేయం బీఎంసీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మీర్ పేట్ అధ్యక్షులు ముఖేష్ యాదవ్, బీఎంసీ, మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పొరేటర్లు, ఎస్సీ మోర్చా, వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళామణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతగాని ప్రభుత్వాన్ని గద్దె దింపాలి




ఇబ్రహీంపట్నం తేదీ జులై 26 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోతుర్కయాంజల్ మున్సిపాలిటీ కమిషనర్ పై అట్రా సిటీ కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ చౌరస్తా లో ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు .సాగర్ రహదారి పెద్దయెత్తున నిలిచిన తెలపడంతో వాహనాలు స్తంభింపజేశారుగత వారం రోజుల క్రితం కమిషనర్ పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్న కమిషనర్, .ఆధికార పార్టీ కి ఏజెంట్ లాగా పనిచేస్తున్న కమీషన్ ర్ వద్దంటూ నినాదాలు. చేశారు. తుర్కయంజాల్ లో క కాకుండా వివిధ మండలాల్లో సర్పంచ్ ల మీద కూడా ఆరోపణలు చేస్తున్నారని ఎలా రాష్ట్ర ప్రభుత్వం తీరు చూస్తే పేదలకు బుక్కెడు అన్నం పెట్టలేని స్థితిలో ఉందని ఆయన తెలిపారు పథకాల పేరుతో టి ప్రజలను మభ్యపెడుతూ అధికారం కోసమే ఎగబడుతున్నారు అని దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని పేదలకు ఎంతో మందికి ఎన్నో ఆశలు పెడుతూ ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడం కోసం తపన పడుతుందని ఆయన అన్నారుఎమ్మెల్యే కిషన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసన.నియోజకవర్గంలో ఉన్న అధికారులు టిఆర్ఎస్ కు తొత్తులుగా పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. డప్పు వాయిద్యం కళాకారులకు పింఛను ఇస్తానని చెప్పి చెప్పులు కుట్టే వాళ్లకు కు పింఛన్ పేరుతో మోసం చేస్తుందని ఆయన అన్నారు ఈ నిరసనలో అన్ని రకాల పార్టీలుమద్దతు తెలిపిన హి సిపిఎం సిపిఐ , %దీన్రా% బిజెపి పలు ప్రజా సంఘాల నాయకులు మాకు మద్దతు పలికారని నేతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి .మల్ రెడ్డి రామ్ రెడ్డి. చైర్ పర్సన్ అనురాధ రెడ్డి. కౌన్సిలర్ల జిల్లా అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ .టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్ .ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొత్తఆర్థిక గౌడ్. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ కోషికే ఐలయ్య. కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్. మహేందర్.యంజాల్ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లకు 3 వేల కోట్లు

హైదరాబాద్, జూలై 26, :విశ్వనగరంగా రూపుదిద్దుకుంటున్న హైదరాబాద్ మహానగరంలో రోడ్లు అత్యంత అధ్వానంగా మారాయి. ఏటా రూ.500 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నా గుంతలు, గోతులతో దర్శనమిస్తున్నాయి. దేశవ్యాప్తంగా భారీ రోడ్డు నెట్వర్క్ కల్గిన ఢిల్లీ, బెంగళూరు తర్వాత గ్రేటర్ హైద రాబాద్ నిలిచింది. జీహెచ్ఎంసీ బడ్జెట్లో 16.15 శాతం నిధులను రోడ్ల నిర్మాణం, నిర్వహణకే ఖర్చు చేస్తున్నారు. అయినా చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ గుంతలమయంగా మారుతున్నాయి. ఐదేండ్ల కాలంలో రూ.3 వేల కోట్ల ఖర్చు చేశారు. రూ.2500 కోట్లు ఖర్చు చేయగా మరో రూ.500 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 9,013 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిలో బీటీరోడ్లు 2,846 కి.మీ, సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్లు 6,167 కి.మీ ఉన్నాయి. వీటిలో 709 కి.మీ ప్రధాన రోడ్లను సమగ్ర రోడ్డు నిర్వహణ కార్యక్రమం (సీఆర్ఎంపీ) ద్వారా నిర్వహించడానికి రూ.1,839 కోట్లను కేటాయించారు.గ్రేటర్లో రోడ్ల నిర్వహణకు పథకాల పేర్లు మారుతున్నాయి తప్ప రోడ్ల దుస్థితి మారడం లేదు. అందుకు పీరియాడికల్ ప్రివెంటివ్ మెయింటెనెన్స్(పీపీఎం), సమగ్రరోడ్ల నిర్వహణ కార్యక్రమం(సీఆర్ఎంపీ) నిదర్శనం. 2018-19లో పీపీఎంలో భాగంగా రోడ్ల నిర్వహణకు రూ.712.86కోట్లు ఖర్చు చేశారు. దీంతోపాటు మరో ఐదేండ్లపాటు రోడ్ల నిర్వహణకు సీఆర్ఎంపీ తీసుకొచ్చారు. 709కి.మీ ప్రధాన రోడ్లను బడా కాంట్రాక్టు కంపెనీలకు కట్టబెట్టారు. సీఆర్ఎంపీ బడ్జెట్ రూ.1,839కోట్లుగా నిర్ణయించారు. దీనిలో రూ.1,460కోట్లను బ్యాంకు లోన్ ద్వారా సేకరించారు. ఇట్ల బిల్లులు పెడతారో లేదో.. వెంటనే బడాకాంట్రాక్టు కంపెనీల ఖాతాలో డబ్బులు పడిపోతున్నాయి. కానీ ఇదే సీఆర్ఎంపీలో చేపట్టిన హిమాయత్నగర్ రోడ్డును గతేడాది ఏప్రిల్ మాసంలో వేశారు. వారం రోజుల్లో కురిసిన వర్షాలకు రోడ్డంతా దుమ్ములేస్తోంది. మరోపక్క లిబర్టీ జంక్షన్ నుంచి నారాయణగూడ వెళ్లే మార్గంలో రోడ్డును మిల్లింగ్ చేసి వదిలేశారు. లిబర్టీ జంక్షన్ వద్ద నీటిగుంతను మాత్రం ఏం చేయలేకపోతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో మెరుగైన రహదారుల వ్యవస్థ కోసం ఐదేండ్లలో రూ.3వేల కోట్లను ఖర్చు చేసింది. కోట్ల రూపాయలు రోడ్లపాలవుతున్నాయి తప్ప వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఐదేండ్లలో రూ.11,897పనులకుగాను రూ 2,520కోట్లు ఖర్చు చేసినట్టు ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. మరో రూ.508కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. 2016-17లో రోడ్ల నిర్వహణకు రూ.301.21కోట్లు ఖర్చు చేశారు. 2019-20లో ఈ ఖర్చు రూ.813కోట్లకు చేరింది. ఇంజినీరింగ్ అధికారులు రోడ్ల నిర్వహణ ఖర్చు పెంచుతున్నారు తప్ప రోడ్ల మెరుగుదులను పెంచడంలేదు.గ్రేటర్లోని రోడ్లపై 2.43లక్షల గుంతలు పడ్డాయని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు గుర్తించారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపేదప్రజలు పస్తులు ఉండొద్దనే లక్ష్యంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీ సర్పంచ్ బొమ్మెర అశోక్

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు మూడు పూటలా అన్నం తినాలని ఒక దూడ సంకల్పంతో కంకణం కట్టుకుందని ఎర్రబెల్లి గూడెం గ్రామ సర్పంచ్ సోమవారం రోజున తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ రేషన్ కార్డ్ దారులు పాల్గొన్నారు.

## బీజేపీకి మరో షాక్.. మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఈటల రాజేందర్ బీజేపీలో చేరడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.కనీసం తనతో చర్చించకుండానే ఈటల రాజేందర్‌ను బీజేపీలో చేర్చుకొన్నారని ఆయన పార్టీ నాయకత్వంపై బహిరంగంగా అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కూడా గత వారం క్రితమే బీజేపీకి రాజీనామా చేశారు. సుదీర్ఘకాలం పాటు టీడీపీలో ఉన్న పెద్దిరెడ్డి చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. హుజూరాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన గతంలో ప్రాతినిథ్యం వహించాడు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి టీడీపీని వీడి బీజేపీలో చేరారు.

## బ్యాలెన్సింగ్ కోసం బీజేపీ తహతహ

హైదరాబాద్, జూలై 26, :తెలుగు రాష్ట్రాల్లో నీటి వివాదం బీజేపీని ఇబ్బంది పెడతుంది. రెండు రాష్ట్రాలు నీటి వివాదాన్ని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వైపే చూస్తున్నాయి. దీంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఈ వివాదం తలనొప్పిగా మారే అవకాశముంది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా రాజకీయంగా ఇబ్బందిగా బీజేపీకి మారనుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ల మధ్య నీటి వివాదం రోజురోజుకూ ముదురుతుంది.ఇద్దరు ముఖ్యమంత్రులు కలసి కూర్చుని సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన అంశాన్ని ఢిల్లీ వైపు నెట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలుపదల చేయాలని తెలంగాణ, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టులను కూడా నిలిపేయాని ఆంధ్రప్రదేశ్ పట్టుదుతున్నాయి. ఇద్దరూ కేంద్రాన్ని ఆశ్రయించారు. లేఖలు రాశారు. ఇప్పుడు పరిష్కారం బీజేపీ చేతుల్లో ఉంది. ఈ నీటి వివాదంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమే.

## అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందజేత":జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26 (ప్రజాపాలన): అంగన్వాడీల ద్వారా లబ్ధిదారులకు మరింత పౌష్టికాహారం అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో అంగన్వాడీల తో "చిరుధాన్యాల వంట పదార్థాలు" అందజేయడం పై వారం రోజులు కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన సందర్శించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల తో చిరుధాన్యాలతో వంట పదార్థాలు చేసి లబ్ధిదారులకు అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ఐదు అంగన్ వాడి కేంద్రాలు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ లో 3, రెబ్బెన లో 2 కేంద్రాలు,ఎంపిక చేశామన్నారు. ఈ కేంద్రాలలో వారం రోజుల పాటు చిరుధాన్యాల తో ఆహార పదార్థాలు తయారు చేసి గర్భిణీలకు పిల్లలకు ఏ విధంగా అందజేయాలనే విషయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈ నెల 31 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తర్వాత జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గర్భిణీలకు మరింత పౌష్టికాహారం అందజేయడంతో పాటు అంగన్వాడీల బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మహిళ శిశు సంక్షేమ శాఖ ఐకెపి అధికారులతో సమావేశం నిర్వహించి చిరుధాన్యాల పండుగలపై తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సావిత్రి, జిల్లా వైద్యాధికారి మనోహర్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఇంచార్జి పిడి రవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



బెల్లంపల్లి జూలై 26 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బెల్లంపల్లి పట్టణంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ అధ్యక్షత వహించగా జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి శ్యామల దేవి, మండల రెవెన్యూ అధికారి కుమారస్వామి, పాల్గొని లబ్ధిదారులకు నూతన కార్డులను అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డిఓ శ్యామల దేవి మాట్లాడుతూ 2018లో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు బెల్లంపల్లి పట్టణంలో దాదాపు 550 మందికి నూతన కార్డులను అందించడం జరుగుతుందని, మిగతా ఎవరైనా ఉంటే తదుపరి నమోదు చేసుకోన్నట్లయితే వారికి కూడా అందించే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు., రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని విడతలవారీగా అందరికీ అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, ముఖ్యఅతిథి ఆర్డిఓ శ్యామలా దేవి, బెల్లంపల్లి మండల రెవెన్యూ అధికారి కుమారస్వామి, పట్టణ 34 వార్డుల కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తెరాస నాయకులు, తదితరులు హాజరయ్యారు.

## పేద ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ లక్ష్యం:జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి..



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 26(ప్రజాపాలన):టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తోందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవా లక్ష్మి అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. అంతకుముందు కోవ లక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కొనసాగుతుందని గుర్తుచేశారు. ఆహార భద్రత లో భాగంగా ప్రతి లబ్దిదారునికి రేషన్ కార్డు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అంతకుముందు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 31 24 కార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఆగస్టు ఒకటి నుండి నూతన కార్డు పొందినవారు రేషన్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని అనేక ఆదివాసీ ప్రాంతాలలోని లబ్ధిదారులకు కార్డులు అందాల్సి ఉందని, తిర్యాని మండలం లో 124, దరఖాస్తులు వచ్చాయని, మంజూరు అయినవి కేవలం 74 మాత్రమే అన్నారు. జిల్లావ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ మల్లికార్జున్, ఎంపీడీవో శశికళ, ఎమ్మార్వో అజీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విశిష్ట ప్రతిభా రత్న పురస్కారం

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాన్ని నేషనల్ ఔట్ స్టాండింగ్ టాలెంట్ అవార్డ్ 2021 ఆరోగ్య పర్యవేక్షకుడు,కవి,రచయిత నాశబోయిన నరసింహ నాన అందుకున్నారు. ఆదివారం రాత్రి హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో జరిగిన జాతీయ స్థాయి విశిష్ట ప్రతిభా పురస్కారాలు 2021 ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ జి.చంద్రయ్య గారు,జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి, కూచిపూడి నాట్య గురువులు డా.ఎస్.పి.భారతి,శ్రీ సురభి అకాడమీ డైరెక్టర్ డా.సురభి లక్ష్మీ శారద మొదలైన ప్రముఖుల చేతుల మీదుగా నరసింహకు 'జాతీయ విశిష్ట ప్రతిభా రత్న అవార్డు 2021'ప్రదానం చేసి మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన నరసింహ ప్రస్తుతం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదాద్రి జిల్లాలో ఆరోగ్య పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. నరసింహ గత రెండు దశాబ్దాల కాలం నుంచి వైద్య ఆరోగ్యరంగంలో క్షేత్రస్థాయిలో వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో గ్రామీణ ప్రజలను చైతన్యపరచడం ద్వారా వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వివిధ వైద్యారోగ్య విశిష్ట సేవలకు గుర్తింపుగా,ప్రవృత్తి పరంగా సమాజ హితం కాంక్షించే సామాజిక చైతన్యం కలిగించే సాహితీ సేవలకు గాను ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డా.ఇ.ఎన్. సూర్యనారాయణ మాస్టారు తనకు ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు చెప్పారు. మరో వైపు జాతీయ విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకోవడం పట్ల వైద్యారోగ్యశాఖ సహోద్యోగులు,సాహితీ మిత్రులు, బంధువులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల బ్యూరో, జూలై26, ప్రజాపాలన : ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హెరీళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, శాసనమండలి సభ్యులు పురాణం సతీష్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు లతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న దాదాపు 6,700 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతుందనితెలిపారు., ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేదవారికి రేషన్ కార్డులతో పాటు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు., ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే విధంగా సదుపాయం కల్పించడం జరిగిందని గుర్తుచేశారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పనుల మీద వేరే ప్రాంతాలు వెళ్లేవారు వారికి అందుబాటులో ఉన్న రేషన్ షాపులో బియ్యం తీసుకునే విధంగా సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ గోపాల్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలకు విద్యను బోధించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి**

పిల్లలు ఎక్కడ కూడా పనిలో కష్టపడకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతి హెరీళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి జిల్లా సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లలు బాల కార్మికులుగా మారకుండా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పిల్లలు ఎక్కడ పని చేయకుండా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ నెలలో 95 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని, వీరిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం తోపాటు వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ లో భాగంగా పిల్లలు చదువుకునే ఈ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చైల్డ్ లేబర్, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ, కార్మిక శాఖల అధికారులతో తో పాటు ప్రతి ఒక్కరూ ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్య బోధించడం తో పాటు ఆరోగ్యంగా ఉండే విధంగా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**పిడుగుపాటు రక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలి**

వర్షాకాలంలో సంభవించే పిడుగుపాటు సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ భారతి హెరీళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖకు సంబంధించిన మంచిర్యాల జిల్లా గణాంక దర్శని-2020 పుస్తకముతో పాటు రెండు నిమిషాల నిడివిగల వీడియోను సి.డి. రూపంలో జిల్లా అదనపు కలెక్టర్ లు ఇలా త్రిపాఠి, మధుసూదన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పిడుగుపాటు సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా సంబంధిత శాఖల అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె.కృష్ణయ్య, గణంక అధికారి జి. సత్యం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ బాటలో కేసీఆర్

హైదరాబాద్, జూలై 26, :ఆంధ్రప్రదేశ్ లో కులాల కుమ్ములాటలు ఉన్నాయి. తెలంగాణ లో ఈ కులాల గోల లేదు. ఈ మాటలు చాలాసార్లు చెబుతూ వచ్చేవారు గులాబీ బాస్ కేసీఆర్. కమ్మ, రెడ్డి కులాల నడుమ అధికారం కోసం జరిగే పోరాటం, మిగిలిన కులాలు సామాజిక నిష్పత్తి ప్రకారం రాజకీయ అధికారం కోసం సాగించే యుద్ధం ఆంధ్రప్రదేశ్ లో వాస్తవ విషయమే. ఇక ప్రతీ అంశం లో రాజకీయం దాని వెనుక కుల ప్రాధాన్యత ఏపీ లో సంప్రదాయంగా వస్తున్నట్లే కనిపిస్తాయి. అందుకే నిన్న మొన్నటివరకు కులాల సమతూకంపై తెలంగాణ లో కేసీఆర్ పెద్దగా ప్రాధాన్యత ఇచ్చింది లేదు. తెలంగాణ లో జరిగిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ చాలా పాఠాలు నేర్చుకున్నట్లే కనిపిస్తుంది. దళితులను ముఖ్యమంత్రి చేస్తా అని ఆయన పీఠం ఎక్కి కుర్చున్నారన్నది ప్రతీ ఎన్నికల్లో టీఆరెస్ బాస్ పై విపక్షాల నుంచి వచ్చే తీవ్ర విమర్శ. దీనికి సరైన సమాధానం తెలంగాణ రాష్ట్ర సమితి దగ్గర లేదు. గత పాలకవర్గంలో కేబినెట్ లో మహిళలకు సరైన ప్రాధాన్యతే కేసీఆర్ కల్పించలేదు. ఆ తరువాత ఆయన వైఖరిలో మార్పు వచ్చి కొంత శాతం వారికి అవకాశం కల్పించారు. ఏపి రాజకీయాలు కులం, మతం, ప్రాంతంతో ముడిపడి ఉంటాయని చెప్పే ఆయన హుజురాబాద్ ఎన్నికల్లో వివిధ కులాల ఓట్లను ఆకర్షించి గట్టెక్కాలని వ్యూహం రూపొందించినట్లు స్పష్టం అవుతుంది. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఉన్న ఎల్ రమణ ను కేసీఆర్ తమ పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పేశారు. నిజానికి టీఆరెస్ కు నేతలకు ఇప్పుడు కొదవలేదు. ఎక్కువైపోయారు కూడా. కానీ హుజురాబాద్ ఓటర్లలో చేనేత సామాజిక వర్గం ఓట్లు అక్కడి గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాయి. దాంతో బాటు బిసి కార్డు తో చక్రం తిప్పుతున్న ఈటల రాజేందర్ కు చెక్ పెట్టాలంటే బలమైన బిసి నేతలు తమ పార్టీలోకి వచ్చి చేరుతున్నారనే సంకేతాలను ప్రజల్లోకి పంపారు కేసీఆర్. చేనేత వర్గం తరువాత కేసీఆర్ హుజురాబాద్ లో టార్గెట్ చేసిన ఓటర్లు దళితులు. అందుకే దళితబంధు పథకం ఆయన హడావిడిగా రెడీ చేసేస్తున్నారు. దీనికి పైలెట్ ప్రాజెక్ట్ గా హుజురాబాద్ నే ఎంపిక చేసినట్లు ప్రకటించేశారు. ఇలా కులాల వారీగా పని జరుగుతుందని ఇటీవల జరిగిన నాగార్జున సాగర్ ఎన్నికల్లో రుజువు అయ్యిందని కేసీఆర్ ఏపీలో జగన్ మార్క్ పాలిటిక్స్ ను ఫాలో అవుతున్నారని అంటున్నారు. హుజురాబాద్ లో తిరుగులేని నేతగా ఉన్న ఈటల గెలుపు రికార్డ్ కు బ్రేక్ వేసి తానేమిటో తెలుగు రాష్ట్రాల్లో చాటాలని స్ట్రేటజీ మార్చిన కేసీఆర్ కొత్త ఫార్ములా ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి.



ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 27, జులై 2021

# దొంగ 'చూపు' లెవరివి?

హక్కుల కార్యకర్తల నుంచి జర్నలిస్టులు, ఎన్నికల ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు, విపక్షనేతలు, మంత్రులు.. పరిమితి లేకుండా, ఎంపిక చేసిన అందరి కదలికల్ని, భావాల్ని, ఆలోచనల్ని, సంభాషణల్ని, ఫోటోలని, డాక్యుమెంట్లనూ చడీచప్పుడు లేకుండా 'నిరంతర నిఘా'తో లాక్కుంటే ఇక ఏమి మిగులుతుంది? ప్రత్యక్షంగా ఇది ప్రజాస్వామ్య హక్కులపైనే దాడి. మొత్తం పౌర సమాజమే ఓ అనధికారిక నిఘా నేత్రం కింద, నిరంతరం నలుగుతున్నట్టు లెక్క! తాజా 'పెగసస్' స్పైవేర్ అలజడి ఈ ఉల్లంఘనే! రాజ్యమే ఈ చర్యకు పాల్పడితే ఇక పౌరులకు దిక్కేది?
గ్రీక్ ఇతిహాసంలోదే అయినా... ఎగిరే రెక్కల గుర్రం (పెగసస్) అంటేనే అసాధారణ శక్తి. అది ఆధునిక శాస్త్ర సాంకేతికత రూపంలో కనబడకుండా, వినబడకుండా అన్ని వ్యక్తిగత గోప్య ప్రదేశాల్లోకి చొర బడితే పరిస్థితి ఏంటి? పురమాయించిన పనే రహస్య నిఘా, నివేదిం చడం అయితే, రాజ్యాంగం దేశ పౌరులకు హామీ ఇచ్చిన వ్యక్తిగత గోప్యత హక్కు గాలికిపోయినట్టే! సదరు స్వేచ్ఛ ఆధారంగా అభిప్రా యాలు ఏర్పరచుకోవడం, భావ వ్యక్తీకరణ, పాలనలో పాల్గొనడం మొదలు... గౌరవప్రదంగా జీవించడం వరకుండే ప్రజాస్వామ్య మౌలిక హక్కులన్నీ భంగపోయినట్టే! హక్కుల కార్యకర్తల నుంచి జర్నలి స్టులు, ఎన్నికల ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు, విపక్ష నేతలు, మంత్రులు.... పరిమితి లేకుండా, ఎంపిక చేసిన అందరి కద లికల్ని, భావాల్ని, ఆలోచనల్ని, సంభాషణల్ని, ఫోటోలని, డాక్యుమెం ట్లనూ చడీచప్పుడు లేకుండా 'నిరంతర నిఘా'తో లాక్కుంటే ఇక ఏమి మిగులుతుంది? ప్రత్యక్షంగా ఇది ప్రజాస్వామ్య హక్కులపైనే దాడి. మొత్తం పౌర సమాజమే ఓ అనధికారిక నిఘా నేత్రం కింద, నిరం తరం నలుగు తున్నట్టు లెక్క! తాజా 'పెగసస్' స్పైవేర్ అలజడి ఈ ఉల్లంఘనే! ఇంతటి దుశ్చర్యకు పాల్పడిందెవరు? ఎవరు చేయిం చారు? విస్తృతి ఎంత? అన్నది తేలితే కాని, ప్రమాద తీవ్రత బోధ పడదు. విపక్షాలు, హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నట్టు రాజ్యమే ఈ చర్యకు పాల్పడితే ఇక పౌరులకు దిక్కేది? కేంద్ర ప్రభుత్వం చెబుతు న్నట్టు తనకు ప్రమేయం లేకుంటే, మరెవరు చేసినట్టు? దేశంలోని అత్యున్నత వ్యవస్థలు, వ్యక్తుల గోప్య సమాచారంపైన, కేంద్ర ప్రభు త్వానికి తెలియకుండా ఏ విదేశీ ఏజెన్సీలదో నిఘా ఉంటే, సమాచార మంతా రహస్యంగా వారికి చేరుతుంటే, దేశ భద్రతకది ముప్పు కాదా? నిజాలు నిగ్గుతేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? ఇవీ తాజా ప్రశ్నలు. పార్లమెంటు కార్యకలాపాలు గత నాలుగు రోజులుగా ఇదే వివాదంపై దాదాపు స్తంభించాయి. సాంకేతిక పరిజ్ఞానమే ఉపకర ణంగా 'పెగసస్' ఓ నిఘా దాడి. ఇజ్రాయెల్‌కు చెందిన జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఎస్ఓ) ఈ స్పై(సాఫ్ట్)వేర్ విక్రేత! ప్రపంచ వ్యాప్తంగా 45 దేశాల్లో యాభై వేలమంది మొబైల్ నంబర్లు ఈ నిఘా కింద ఉండగా, వెయ్యిమంది ఫోన్ల నుంచి సమాచార చౌర్యా(హాక్)నికి లంకె ఏర్పడ్డట్టు తాజా పరిశోధనలో వెల్లడైంది. పారిస్ కేంద్రంగా పనిచేసే లాభా పేక్షలేని ఓ మీడియా కూటమి (ఫోర్‌బిడెన్ స్టోరీస్) హక్కుల సంఘం (ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్) జరిపిన పరిశోధనలో ఇది ధ్రువపడింది. అందులో మన దేశానికి చెందిన 300 నంబర్లు బయట పడ్డాయి.


మొబై ల్‌లోకి వచ్చి తిష్టవేసే ఈ మాల్‌వేర్, ఫోన్ యజమానికి స్పృహలో లేకుండానే సమాచారాన్ని వేరెక్కడో కేంద్రకంగా పనిచేసే నిర్వాహ కులకు చేరుస్తుంది. కాంటాక్ట్ నంబర్లు, మెసేజ్‌లు, కాల్‌డాటాయే కాకుండా సంభాషణలు, మెయిల్ సమాచారం, పత్రాలు, ఫోటోలు కూడా పంపిస్తుంది. రిమోట్ ఆపరేషన్ పద్ధతిలోనే కెమెరా కూడా పని చేస్తుంది. మన దేశంలో, బయట కూడా ఇది వెలుగుచూశాక... వాట్సాప్, ఫేస్‌బుక్, యాపిల్ వంటి సామాజిక మ్యాధ్యమ వేదికలు పెగసస్ బారిన పడకుండా సెక్యూరిటీ ఫీచర్స్‌ను ఆధునికీకరించుకున్నాయి. అయినా, ఆ స్పైవేర్ మరింత ఆధునికతతో ఆపిల్, ఆండ్రా యిడ్‌లలో చొరబడగలుగుతోంది. 'పెగసస్' సేవల్ని ప్రభుత్వం విని యోగించుకుంటోందా? అన్న నిర్దిష్ట ప్రశ్నకు నాటి ఐ.టీ మంత్రి రవి శంకర్ ప్రసాద్ రాజ్యసభలో సూటిగా సమాధానం చెప్పకుండా దాట వేశారు.

జర్నలిస్టులు, గిట్టని అధికారులు, రాజకీయ ప్రత్యర్థులు ఎందుకు లక్ష్యం అవుతున్నారు? జాబితాలోని పేర్లను బట్టి చూసినా, ఈ నిర్వాకం ఎవరి చర్య? వారిపై నిఘా వేయా ల్సిన అవసరం ఎవరికి ఉంటుంది? అన్నది ఇట్టే తెలిసిపోతోంది. వెల్లడైన జాబితా ఊహాజనితమని ఒకసారి, తామేమీ నిర్వహించం, స్పైవేర్ ఒకసారి విక్రయించాక, నిర్వహణ అంతా ఆయా దేశాలదే అని మరోమారు ఎన్ఎస్ఓ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తోంది. మన దేశంలో నిఘా వ్యవస్థ నిర్వహణ సరిగా లేదు. సమూల సంస్క రణల అవసరం. వ్యక్తుల గోప్యత హక్కు దేశ భద్రత మధ్య సమ తూకం సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని కేంద్ర గృహమంత్రి అమిత్ షా తాజా వివాద నేప్యధ్యంలో వెల్లడించారు. కానీ, చట్టాలకు అతీతంగా, అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ పౌరుల తెలియకుండానే 'పెగసస్' నిఘా దేశంలో పలువురిపై ఉందని వెల్లడ వడం ఇదే మొదటిసారి కాదు. రెండేళ్ల కిందటే వెలుగులోకి వచ్చింది. భీమా కోరేగావ్ నిందితులైన హక్కుల కార్యకర్తలు, న్యాయవాదుల టెలిఫోన్లు ట్యాప్/హ్యాక్ అయ్యాయని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. తెలియకుండానే కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లలోకి ఓ మాల్‌వేర్ చొరబడి పోయింది. అప్పటికే పెగసస్ ప్రస్తావన వచ్చింది. 2019లో పార్ల మెంట్ (ఐటీ) స్థాయీ సంఘం విచారించినపుడు, 121 మంది ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్టు అధికారులు తెలిపారు. రిమోట్ పద్ధతిలో

'ఏది జరిగినా చట్టనిబంధనలకు లోబడి, అధికారిక అనుమ తులతోనే నిఘా ఉంటుంది' అని ఓ నర్మగర్భ సమాధానమిచ్చారు. మాల్‌వేర్ విక్రేత ఎన్ఎస్ఓ కథనం ప్రకారం ఇది కేవలం ప్రభు త్వాలకు, వారి అధీకృత సంస్థలకే విక్రయిస్తారు. నిర్దిష్టంగా దేశ భద్రత, తీవ్రవాద కార్యకలాపాల నియంత్రణ కోసమే! అలాంట ప్పుడు సమాజంలోని వివిధ వృత్తుల, స్థాయిల వారి ఫోన్లు ఎందుకు హ్యాక్ అయ్యాయి? ప్రభుత్వ విధానాలను నిరసించే వారు, చీకటి వ్యవహారాల నిగ్గుతేల్చే పరిశోధనా వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రభుత్వ నిఘా నిర్వాకాలు భంగం కలిగించిన సందర్భాలే ఎక్కువ. 'వ్యక్తిగత సమాచార సంరక్షణ చట్టం' దేశంలో ఇంకా తుది రూపు సంతరించుకోలేదు. 'గోప్యత పౌరుల ప్రాథమిక హక్కే' అని 2018లోనే సుప్రీంకోర్టు తేల్చింది. పౌరుల వ్యక్తిగత సమాచారంలోకి అనుచితంగా జొరబడే అధికారం ప్రభుత్వానికి, దర్యాప్తు నిఘా సంస్థ లకి లేదు. సంభాషణల్ని అడ్డగిస్తూ, టెలిఫోన్ ట్యాప్ వంటివి చేయాల్సి వచ్చినా.. చట్టాలకు లోబడి, సుప్రీంకోర్టు వేర్వేరు సంద ర్భాల్లో వెల్లడించిన తీర్పుల స్ఫూర్తిని నిలబెడుతూ జరపాలి. అలా నిఘా వేయాలంటే, ఏయే పరిస్థితులు ఉండాలో 2017లో, 2019లో జస్టిస్ పుట్టుస్వామి ఇచ్చిన తీర్పులే స్పష్టం చేశాయి. 'నేర ప్రక్రియ స్మృతి' (సీఆర్‌పీసీ) సెక్షన్ 92, 'భారత టెలిగ్రాఫ్ చట్టం', నిబంధన 419ఎ తో పాటు 'ఐ.టీ చట్టం', సెక్షన్లు 69, 69బి కింది నిబంధనల ప్రకారమే ప్రస్తుతం పౌరుల టెలిఫోన్ సంభాషణలు, ఇతర సమా చార ప్రసార మార్పిడులలో అధికారులు కల్పించుకుంటున్నారు. నిఘా వేస్తున్నారు. విధివిధానాల్లో స్పష్టత లేక, రాజకీయ ప్రయోజ నాలకోసం దురుపయోగం ఎక్కువనేది విమర్శ. హిమాచల్‌ప్రదేశ్‌లో, 2012లో కొత్త ప్రభుత్వం పోలీసు దర్యాప్తు సంస్థలపై దాడి జరిపి నపుడు, వెయ్యి మందికి సంబంధించిన లక్ష సంభాషణలు దొరికాయి. 2009లో నీబీడీటీ నీరారాడియా వ్యవహారంలో, 2013లో గుజరా త్‌లో అమిత్‌షాపై అభియోగాలు వచ్చిన కేసులో... ఇలా చాలా సంద ర్భాల్లో ఇదే జరిగింది. పౌరుల హక్కుల భంగంతో పాటు దేశ ప్రతిష్ట విశ్వవేదికల్లో ఇటీవల దిగజారిపోతోంది. అమెరికాకు చెందిన 'ఫ్రీడమ్ హౌజ్' భారత్‌ను స్వేచ్ఛాయుత స్థితి నుంచి పాక్షిక స్వేచ్ఛా దేశంగా వెల్లడిం చింది. 'వి డెమ్' అనే స్వీడన్ సంస్థ అతిపెద్ద ప్రజాస్వామ్యమే కాదు, మనది 'ఎన్నికల నియంతృత్వం' అని తన వార్షిక నివేదికలో అభివ ర్ణించింది. 'ప్రజాస్వామ్య సూచిక'లో భారత్ 'లోపభూయిష్ట ప్రజా స్వామ్యం'గా ముద్రపడి 53వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో 142 (180 దేశాలకు) స్థానానికి దిగజారి పోయాం. నిర్హేతుకమైన నిఘా, వ్యక్తిగత గోప్యతపై దాడి జరిగిన తాజా వివాదంపై నిష్పాక్షికమైన, స్వతంత్ర దర్యాప్తు జరగాలి. నిజాలు నిగ్గుతేలాలి. అప్పుడే, పౌరులకు రక్ష, మన ప్రజాస్వామ్యానికి విలువ.

## కశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనలో సంక్లిష్టతలు

జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో రాజకీయ మద్దతు తీసుకునే లక్ష్యంతోనే ప్రధాని నరేంద్రమోదీ ఇటీవలే అక్కడి రాజకీయ పార్టీలతో భేటీ అయ్యారు. పర్యవసానంగా నియోజకవర్గాల పునర్విభజన కమిటీ ఆ మధ్య జమ్మూకశ్మీర్‌ను సందర్శించి ఈ అంశంపై ప్రాథమిక సమాచార సేకరణ కోసం శ్రీనగర్, కిష్వార్, పహల్ గామ్, జమ్మూ ప్రాంతాల్లోని 290 పైగా బృందాలతో సమావేశమైంది. నియోజకవర్గాల పునర్విభజనకి మద్దతుగా చేసే ప్రధాన వాదన ఏదంటే అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ అంశమే. వీరు ప్రధానంగా 1947లో శరణార్థులుగా భారత్‌కు వచ్చినవారు. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వీరిని పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులుగా ప్రస్తావిస్తుంటారు. పైగా ఆర్టికల్ 370 రద్దు తర్వాత అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పెంచాల్సిరావడం అనేది నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఏర్పాటుకు దారితీసింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ సీట్ల పంపిణీ 1981 జనాభా లెక్కల ప్రాతిపదికన జరిగింది. 2019 ఆగస్టులో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కొత్తగా పెంచింది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జమ్మూకశ్మీర్ శాసనసభ స్థానాలు 83 నుంచి 90కి పెరగనున్నాయి. గత అసెంబ్లీలో కూడా ఎస్సీలకు రాజకీయపరమైన రిజర్వేషన్లు ఉనికిలో ఉండేవి. ఎస్సీల కోసం కేటాయించిన స్థానాల నుంచి పలువురు కీలక మంత్రులు గతంలో పదవులు చేపట్టగలిగారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్ కూడా వారిలో ఒకరు. ప్రధానితో ఇటీవలి సమావేశానికి ఈయన్ని కూడా ఆహ్వానించారు. కశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నది వాస్తవం. దీంట్లో



ప్రధానంగా లబ్ధిదారులు గుజ్జర్లు. వీరు చాలావరకు ముస్లింలే. గత శాసనసభ ఎన్నికల్లో కశ్మీర్ లోయలోని లోలాబ్, కంగన్ అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను గుజ్జర్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. జమ్మూలోని సురాన్ కోట్, మెంధర్, రాజౌరి, గులాబ్‌ఘర్, దర్హాల్, కాలాకోటె, గూల్ అర్నాన్ నియోజకవర్గాలకు కూడా గుజ్జర్ అభ్యర్థులే ప్రాతినిధ్యం వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, గుజ్జర్ల జనాభా పూర్వ రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 9 శాతంగా ఉండేది. జమ్మూకశ్మీర్ గత శాసనసభలో గుజ్జర్లకు 10.8 శాతం ప్రాతినిధ్యం ఉండేది. కశ్మీర్‌లో శాసన కార్యనిర్వాహక మార్పును మాత్రమే కోరుకుంటున్న రాజకీయ పార్టీలు అక్కడి గిరిజన అభ్యర్థులకు ఇకనైనా ప్రాధాన్యం ఇవ్వడంపై ఏమంత ఆసక్తిని ప్రదర్శించడం లేదు. కాబట్టి జమ్మూ కశ్మీర్ భవిష్యత్ శాసనసభలో కూడా గుజ్జర్ల ప్రాతి నిధ్యం 2014లో ఎన్నికైన గత అసెంబ్లీలో ఉన్న విధంగానే ఉంటుంది తప్పితే పెద్దగా మార్పు ఉండదు. కశ్మీర్‌లో కొత్తగా నియోజకవర్గాల పునర్విభజన ద్వారా ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో మార్పు ఏమీ ఉండదు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ ఎన్నికలలో ఓటు వేసే అర్హత ఉన్న వారి సంఖ్య కొద్దిగా మారింది. 2011 జనాభా లెక్కల ప్రకారం పూర్వ రాష్ట్రంలో బయటనుంచి వచ్చిన వారి వాస్తవ సంఖ్య 1.6 లక్షలు మాత్రమే. వాస్తవానికి, గత కొన్ని సంవత్సరాలుగా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే డిమాండ్ జమ్మూకశ్మీర్‌లోని కొన్ని రాజకీయ పక్షాలనుంచి వచ్చింది. గత అసెంబ్లీలో కశ్మీర్ లోయలో 46 అసెంబ్లీ సీట్లు ఉండగా జమ్మూలో 37 స్థానాలుండేవి. 19వ శతాబ్దిలో విభిన్న సాంస్కృతిక, భౌగోళిక ప్రాంతాలను కలిపి సృష్టించిన జమ్మూకశ్మీర్ 1947లో కీలక మార్పులను చవిచూసింది. జమ్మూలోని చీనాబ్ లోయలో రెండు మతాల జనాభా కలిసివుండే అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్విభజించడం సంక్లిష్టంగా మారనుంది. పైగా గత అసెంబ్లీ కంటే ఇప్పుడు ఏర్పడనున్న అసెంబ్లీలో ఎస్టీలకంటే ఎస్సీలకు కాస్త ఎక్కువ సీట్లు లభ్యం కానున్నాయి. ఈ నేపథ్యంలో రీజియన్లకు, దిగువశ్రేణి ప్రాంతాలకు రాజకీయ, ఆర్థిక అధికారాన్ని సంస్థాగతీకరించేటప్పుడు అసెంబ్లీ స్థానాల పునర్విభజన జరిపిన ఇతర ప్రాంతాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

## పార్లమెంటరీ కమిటీలను చిన్న చూపు చూస్తే..!

పార్లమెంటరీ కమిటీలు కేంద్ర చట్టసభల్లో అత్యంత కీలకమైనవి. ఏ ప్రభుత్వమైనా అవసరమైన బిల్లులను రూపొందించి వాటికి శాసన రూపం ఇచ్చేముందు పార్లమెంటరీ కమిటీల పరిశీలనకు పంపిస్తుంటుంది. వాస్తవానికి వివిధ స్థాయీ కమిటీల ద్వారానే మన పార్లమెంట్ పనిచేస్తుంది. ప్రభుత్వ, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలతో వీటిని ఏర్పరుస్తారు. ప్రభుత్వ బిల్లులకు బడ్జెట్ అంచనాలకు తుదిరూపం ఇవ్వడానికి ఉభయసభల సెషన్లు జరగని సమయంలో కూడా ఈ పార్లమెంటరీ కమిటీలు సంవత్సరం పొడవునా పనిచేస్తూనే ఉంటాయి. అయితే తాను రూపొందించిన బిల్లులను కమిటీలకు పంపించాల్సిన అవసరం చట్టపరంగా ప్రభుత్వాలకు ఉండకపోవచ్చు. కానీ అలాచేయడమే ఉత్తమ ప్రజాస్వామిక ఆచరణ. కమిటీల వ్యవస్థను చిన్నచూపు చూడడం అంటే భారత ప్రజాస్వామ్య మూలస్తంభాల్లో ఒకటైన పార్లమెంటును చిన్నబుచ్చడమే అవుతుంది. కొన్ని నిర్దిష్ట రంగాలపై శాసనాలను ఖరారు చేయడానికి ఆయా పార్లమెంటరీ కమిటీలు ఆ రంగాలకు సంబంధించిన నిపుణులను కూడా పిలిపిస్తుంటాయి. చివరగా ఈ కమిటీలు తమ నివేదికను చట్టసభకు సమర్పిస్తాయి. కమిటీల ప్రతిపాదనను దాదాపుగా ప్రభుత్వాలు ఆమోదించి నూతన చట్టాలను రూపొందిస్తాయి. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాని తొలి హయాంలో 27 శాతం బిల్లులను వివిధ పార్లమెంటరీ కమిటీలకు పంపించింది. ప్రస్తుతం కోవిడ్-19 ప్రత్యేక సందర్భం, పార్లమెంట్ సమావేశాల కుదింపును ప్రస్తావించనవసరం లేదు కానీ వివిధ రాజకీయ పక్షాల సభ్యులతో కూడిన పార్లమెంటరీ కమిటీలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చడం ఇప్పుడు స్పష్టంగానే కనిపిస్తోంది.



గతంలో యూపీఏ 1 పాలనలో 60 శాతం బిల్లులను కమిటీలకు పంపిస్తే యూపీఏ-2 పాలనలో 71 శాతం బిల్లులను వివిధ కమిటీలకు పంపిం చిన విషయం గుర్తుంచుకోవాలి. ప్రత్యేకించి, 2019లో గెలుపు సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలకమైన చట్టాలను ఏ కమిటీకి కూడా పంపించడం జరగలేదు. దీని పర్యవసానాలను మనందరం చూస్తూనే ఉన్నాం. ఉదా" ఆర్టికల్ 370ని రద్దు చేయడం, జమ్మూ కశ్మీర్ ప్రతిపత్తిని మార్చివేసిన మౌలిక చట్టాలను తీసుకురావడం, ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం దీనికి పరాకాష్ఠ. ఇది బీజేపీ సైద్ధాంతిక ఎజెం డాలో భాగం కాబట్టి ఎలాంటి సంప్రదింపులూ లేకుండానే ఒక్క కలంపోటుతో ఇంత కీలక మార్పును తీసుకొచ్చారు. అలాగే గత సెప్టెంబర్‌లో వ్యవసాయ చట్టాలను ఆదరాబాదరాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పర్యవసానానికి దేశం మొత్తం ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది. అప్పటినుంచి దేశ రాజధాని సమీపంలో ప్రారంభమైన రైతాంగ నిరసనలు ఇప్పటికీ ఆగిపోలేదు. అంతేకాకుండా ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను నోటిఫై చేయడం కూడా సాధ్యంకాని పరిస్థితిలో కూరుకుపోయింది. రాజ్యసభలో మూడు వ్యవసాయ చట్టాలను ఆమోదిం పజేసుకున్నప్పుడు ఏంజరిగిందో తిరిగి మననం చేసుకుందాం. మొదటగా ఈ బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశాయి. రైతు లాబీలు, వ్యవసాయ వ్యవస్థలోని ఇతరుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ముందుకు కదలాలని కేంద్రానికి సూచించాయి. కేంద్ర ప్రభుత్వం దాన్ని తోసిపుచ్చింది. తర్వాత ఈ బిల్లులపై డివిజన్ పెట్టాలని లేదా సభ్యుల ఓట్లను లెక్కించాలని ప్రతిపక్షం కోరింది. దాన్నీ ప్రభుత్వం తోసిపుచ్చింది. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మూజు వాణీ ఓటు ద్వారా వ్యవసాయ చట్టాలకు ఆమోదముద్ర వేశారు. దాంతో సభలో తీవ్ర గలాభా చెలరేగింది. ప్రతిపక్ష ఎంపీలు రూల్ బుక్‌ని హరివంశ్ మీదికి విసిరేశారు. దీంతో 8 మంది ఎంపీలను వారంపాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. నిజానికి మన ప్రజాస్వామ్య చరిత్రలో అది ఒక చీకటిదినం. ఎలాంటి విచారణ జరపకుండానే, ప్రభుత్వం తాను కోరుకుం టున్న చట్టాలను ఆమోదింపచేసుకునే ఒక లాంఛనప్రాయమైన పరిష్కార గృహంగా పార్లమెంట్ మారిపోయిందని ప్రతిపక్ష పార్టీలు ఆనాటి నుంచి చెబుతూ వస్తున్నాయి. పార్లమెంటును ఎంతగానో గౌరవించిన పాతతరం సభ్యుల ఆచరణను తోసిపుచ్చడంలో పాలకపార్టీ వైఖరిని మరొక అంశం కూడా ఎత్తి చూపుతుంది.

ఉదాహరణకు బీజేపీ తొలి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి ఉత్తమ పార్లమెంటేరియన్. సభకు సంబంధించిన అన్ని నియమాలు, సంప్రదాయాలను పాటించడంలో ఆయన పేరెన్నికగన్న వ్యక్తి. పార్లమెంట్ అనేది బాక్సింగ్ రింగులో ప్రత్యర్థిని నాకౌట్ చేయడమే లక్ష్యంగా చూపే టెలివిజన్‌లో ప్రసారమయ్యే మ్యాచ్ లాంటిది కాదని ఆయన పదేపదే చెప్పేవారని గుర్తుంచుకోవాలి. ఏదేమైనప్పటికీ పార్లమెంట్ ఒక విశిష్టమైన సంస్థ కాబట్టి మన ప్రజాజీవితంలో ప్రజాస్వామిక చర్చను అది తిరిగి తీసుకొస్తుందని మనం ఆశిద్దాం. అసమ్మతి స్వరాలు పార్లమెంటులో వినిపిస్తాయని, ముఖ్యమైన అంశాలను సభ స్వీకరిస్తుందని ఆశిద్దాం.

# పీర్జాదిగూడలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ



మేడిపల్లి, జూలై26 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడాని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. లబ్ధిదారులు నూతన ఆహార భద్రత కార్డులను ఈ సేవ నుండి పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం.శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్తేరు అనిత, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, తూముకుంట్ల ప్రసన్న లక్ష్మీ, బండారు మంజుల, కుర్ర షాలిని, అలువాల సరిత, కౌడే పోచయ్య, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు బొడిగె రాందాస్ గౌడ్, చిలుముల జగదీశ్వర్ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, పప్పుల అంజి రెడ్డి, అలువాల దేవేందర్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, బైటింటి ఈశ్వర్ రెడ్డి, యాసారం మహేష్, బొడిగే కృష్ణా గౌడ్, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, పాశం బుచ్చి యాదవ్, బండారు రవీందర్, బండి సతీష్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, నిర్మల, బండి శ్రీరాములు గౌడ్, సుక్క జయేందర్, మండల ఆర్ ఐ ఫనిందర్, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు...



జగిత్యాల, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం పొలాస సహస్ర వెయ్యి లింగాల దేవాలయంలో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి కరోనా భారీ నుండి త్వరగా కోలుకోవడంతో కాంగ్రెస్ నాయకులు మొక్కిన మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం బండ శంకర్ నందయ్య ధర రమేష్ కట్ట శివ నక్క జీవన్ కల్లేపల్లి దుర్గయ్య గుంటి జగదీశ్వర్ రాధాకృష్ణ కిరణ్ కుమార్ బొల్లే శేఖర్ బొల్లారపు గిరిధర్ నరేష్ బాపురెడ్డి పులి రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన



ఇబ్రహీంపట్నం, జులై 26 ప్రజాపాలన ప్రతినిధి :మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు వినతిపత్రం అందజేశారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం కేసీఆర్ దళితులను మరిచారని , మూడు ఎకరాల భూమి ఇస్తా అని చెప్పి మోసం చేశారని మండల బీజేపీ అధ్యక్షుడు దండెం శ్రీశైలం , మండల దళిత మోర్చా అధ్యక్షుడు ఈర్లపల్లి బాబు అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే దళితున్నీ సీఎం చేస్తా అని నమ్మించి మోసం చేశారన్నరు.ఎండేండ్ల లో కేసీఆర్ ప్రభుత్వం దళితులకు ఎం చేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. డప్పు కొట్టే కళాకారులకు 5 వేల రూపాయల పింఛన్ ఇస్తా అని నమ్మించి మోసం చేశారని అన్నారు. ప్రభుత్వం డప్పు కొట్టే కళాకారులకు రూ.5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం పదవి చేపట్టే అర్హత కేసీఆర్ కి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోగిలి గణేష్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి , ఉడతాల నర్సింహా గౌడ్ ,మంకల బాలకిషన్ , శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## రాళ్ళచిట్టంపల్లి పాఠశాలను పట్టించుకోండి సారూ...!

**వరుసగా కురుస్తున్న వర్షాలకు పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయి గ్రామ సర్పంచ్ ముష్లయా యాస్మిన్ బేగమ్ గౌస్**



వికారాబాద్ 26 జూలై ప్రజాపాలన బ్యూరో : శిథిలావస్థకు చేరిన పాఠశాలను బాగుచేసి ఉపాధ్యాయుల విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని రాళ్ళచిట్టంపల్లి గ్రామ సర్పంచ్ ముష్లయా యాస్మిన్ బేగం గౌస్ పాఠశాల ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇబ్రాహిం కోరారు. గత వారం రోజుల నుండి నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు పాఠశాల గదులన్నీ తడిసి మద్దవుతున్నాయి. సోమవారం జిల్లా పరిధిలోని వికారాబాద్ మండల పరిధికి చెందిన రాళ్ళచిట్టంపల్లి గ్రామంలో పాఠశాల స్థితిగతులను పరిశీలించారు. ప్రతి తరగతి గది చిన్నపాటి వర్షానికే చిన్న తటాకాలను తలపిస్తుంది. కరోనా కారణంగా ఆన్లైన్ తరగతులు కొనసాగుతుండడంతో ప్రమాదం తప్పింది. తరగతులు రెగ్యులర్ గా కొనసాగితే మాత్రం ప్రమాదపుటంచులో ఉంటారు. సంబంధిత విద్యాధికారులు, రాజకీయ ప్రతినిధులు స్పందించి రాళ్ళచిట్టంపల్లి పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జాతీయ విశిష్ట ప్రతిభా రత్న పురస్కారం నాశ బోయిన



వలిగొండ జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాన్ని నేషనల్ ఔట్ స్టాండింగ్ టాలెంట్ అవార్డ్ 2021 ఆరోగ్య పర్యవేక్షకుడు,కవి,రచయిత నాశబోయిన నరసింహ నాన అందుకున్నారు.ఆదివారం రాత్రి హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో జరిగిన జాతీయ స్థాయి విశిష్ట ప్రతిభా పురస్కారాలు 2021 ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ జి.చంద్రయ్య గారు,జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి, కూచిపూడి నాట్య గురువులు డా.ఎస్.పి.భారతి,శ్రీ సురభి అకాడమీ డైరెక్టర్ డా.సురభి లక్ష్మీ శారద మొదలైన ప్రముఖుల చేతుల మీదుగా నరసింహకు 'జాతీయ విశిష్ట ప్రతిభా రత్న అవార్డు 2021'ప్రదానం చేసి మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన నరసింహ ప్రస్తుతం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదాద్రి జిల్లాలో ఆరోగ్య పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు.నరసింహ గత రెండు దశాబ్దాల కాలం నుంచి వైద్య ఆరోగ్యరంగంలో క్షేత్రస్థాయిలో వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో గ్రామీణ ప్రజలను చైతన్యపరచడం ద్వారా వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వివిధ వైద్యారోగ్య విశిష్ట సేవలకు గుర్తింపుగా,ప్రవృత్తి పరంగా సమాజ హితం కాంక్షించే సామాజిక చైతన్యం కలిగించే సాహితీ సేవలకు గాను ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డా.ఇ.ఎస్. సూర్యనారాయణ మాస్టారు తనకు ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు చెప్పారు.మరో వైపు జాతీయ విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకోవడం పట్ల వైద్యారోగ్యశాఖ సహోద్యోగులు,సాహితీ మిత్రులు, బంధువులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## డప్పు వాయించే దళితులకు పింఛను ఇస్తానని మాట తప్పిన సీఎం



ఇబ్రహీంపట్నం జులై 26 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు బూడిద రాం రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిజెపిరాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులను మరిచారని , మూడు ఎకరాల భూమి ఇస్తా అని చెప్పి మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే దళితున్నీ సీఎం చేస్తా అని నమ్మించి మోసం చేశారన్నరు... ఎండేండ్ల లో కేసీఆర్ ప్రభుత్వం దళితులకు ఎం చేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. డప్పు కొట్టే కళాకారులకు 5 వేల రూపాయల పింఛన్ ఇస్తా అని నమ్మించి మోసం చేశారని అన్నారు. ప్రభుత్వం డప్పు కొట్టే కళాకారులకు రూ.5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం పదవి చేపట్టే అర్హత కేసీఆర్ కి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్ ,భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం

ఇబ్రహీంపట్నం, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి ): మండలంలోని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నది. ఈరోజు ప్రాజెక్టు గేట్లు ఏ సమయంలోనైనా తెరిచే అవకాశం ఉన్నందువల్ల గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గొర్ల, బర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్లరాదని, ఎవరు అయినా ఆపదలో ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్సై డి. నినిషా రెడ్డి తెలిపినారు.

## రేషన్ కార్డుల పంపిణి చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



పరిగి 26 జులై ప్రజా పాలన ప్రతినిధి : దోమ మండల వాసులకు 483 నూతన రేషన్ కార్డులు మంజూరు కావడంతో సోమవారం దాదాపు 300/ పైగా లబ్ధిదారులకు వికారాబాద్ జిల్లా పరిగిలోని బృందావన్ గార్డెన్లో జిల్లా కలెక్టర్ పౌసమి బసు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగిందని దోమ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి తెలిపారు. మిగతా వారు దోమ తహసీల్దార్ కార్యాలయంలో కానీ మీసేవలో కానీ నూతన కార్డులు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనసూయ వైస్ ఎంపీపీ మల్లేశం జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్ పార్టీ మాజీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి నవాజ్ రెడ్డి పంచాయతీ వార్డ్ సభ్యులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది : మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వేలిమినేటి సురేష్ ఇటీవల యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం గాంధీభవన్ లో రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ బేషరతుగా క్షమాపన చెప్పాలి




జగిత్యాల, జులై 26 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తాగుబోతులు త్రాగుతారని భుద్దిలేని మాటలు అనడంతో వెంటనే బేషరతుగా క్షమాపన చెప్పాలని జగిత్యాల జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దుమాల రాజ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ పార్టీ దళిత నాయకులు దళితులపై ఆయనకున్న వ్యతిరేక స్వభావాన్ని గుర్తించాలని ప్రతి ఒక్కరూ ఆలోచించి పెద్ద ఎత్తున ఖండించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ దళిత పక్షపాతి అని దళితుల ఆర్థికాభివృద్ధి కొరకు దళితబంధు పథకం ప్రవేశపెట్టారని పది లక్షలు ఇస్తానంటే ఓర్చుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని అన్నారు. రాబోయే హుజురాబాద్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పుతమని రాజ్ కుమార్ హెచ్చరించారు.

## బోడుప్పల్లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జూలై26 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో భాగంగా సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ సురేష్ రెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



వలిగొండ జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వేలిమినేటి సురేష్ ఇటీవల యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం గాంధీభవన్ లో రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ



బాలాపూర్:జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కలెక్టర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్ పేట్, జల్ పల్లి మున్సిపాలిటీల కార్పోరేషన్ ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ లతో కలిసి ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్ చేతుల మీదగా సోమవారం నాడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ.... రేషన్ కార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, రేషన్ కార్డ్ అనేది ప్రతి ఒక్కరికి అవసరం లాగా మారిపోయిందని, దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ఇప్పుడు ఇవ్వడం జరిగిందని, మిగిలిన వారికి కూడా వస్తాయని తెలిపారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు వచ్చేటట్లు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ..... అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుపతి రావు, బాలాపూర్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్, జలపల్లి చైర్మన్ అబ్దుల్లా సాదిక్, బడంగ్ పేట్ , మీర్ పేట్ డిప్యూటీ మేయర్లు ఇబ్రమ్ శేఖర్, తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్ పేట్ కమిషనర్ లు కృష్ణ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి. ఇ లు అశోక్ రెడ్డి, గోపీనాథ్, ఏ. ఇ లు బిక్కు నాయక్, రాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, కార్పొరేటర్లు పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, ఏనుగు రామ్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మల్లుభట్టి విక్రమార్క



మధిర ప్రజా పాలన ప్రతినిధి 27వ తేదీ మున్సిపాలిటీ మధిర ఆర్యవైశ్య కళ్యాణమండపం లో జరిగిన కొత్త రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమంలో మధిర శాసన సభ్యులు clp లీడర్ మల్లు భట్టి విక్రమార్కపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ హస్తం పేరుతో బియ్యంతో పాటు 9 రకాల వస్తువులను రేషన్ కార్డు లబ్దిదారులకు అందించామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మిగులు బడ్జెట్, అధిక రాబడి ఉన్న రాష్ట్రంలో అప్పుడిచ్చిన 9 రకాల వస్తువులను రేషన్ నుంచి తొలగించి కేవలం బియ్యం మాత్రవే ఇస్తున్నారు. ధనిక రాష్ట్రంలో అంతకుముందు ఇచ్చిన 9 వస్తువులకు అదనంగా మరోరెండో, మూడో వస్తువులు కలిపి ఇవ్వాలి కానీ.. ఉన్నవి తొలంగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ప్రత్యేక రాష్ట్రంలో పేదపక్షానప్రతిపక్షనాయకుడిగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా.. రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డు లబ్దిదారులకు బియ్యంతో పాటు 9 రకాల వస్తువులను తిరిగి అందించాలని అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న మిగిలిన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మండల %ఎ% సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మండల %అఠబఎ% అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,ముస్లిం వెల్ఫేయిర్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,బొమ్మకంటి హరిబాబు చిలువేరు బుచ్చి రామయ్య ,మువ్వా వెంకయ్యబాబు, నిడమనూరు వంశీ రామిశెట్టి సత్యనార

## దళిత బంధు పథకం ఎన్నికల స్టంట్

### యువజన కాంగ్రెస్ నాయకుడు అంపల్లి బాలకృష్ణ



వికారాబాద్ బ్యూరో 26 జూలై ప్రజాపాలన : హుజురాబాద్ లో త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై నిజంగా ప్రేమాభిమానాలు ఉంటే ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో మొట్టమొదటగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు దళిత బంధు పథకాన్ని వికారాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ పై ఒత్తిడి తేవాలని కోరారు. ఆన్లైన్ లో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున త్వరలో ప్రజలు బుద్ధి చెప్పడం ఉన్నారని జోస్యం చెప్పారు. భవిష్యత్తులో వికారాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనున్నామని ధీమా వ్యక్తం చేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య అందించాలి: తెలంగాణ

## సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొనింటి సురేష్



వికారాబాద్ బ్యూరో26 జూలై ప్రజాపాలన :రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యనందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తున్నారని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు , సర్పంచ్ కొనింటి సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరోనా వల్ల పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభమవుతున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ఈ పాఠ్యపుస్తకాలను వినియోగించుకుని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. మోమిన్ పేట్ మండల పరిధిలోని చిన్నకోల్కుంద గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన పాఠ్యపుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కరోనా నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో ఆన్ లైన్ తరగతులు నిర్వహిస్తున్నారని, అయితే గ్రామీణ ప్రాంతాల్లో సరైన ఆన్ లైన్ వసతులు లేకుండా విద్యార్థులు నష్టపోయే ప్రమాదముందని అన్నారు. దీనిని నివారించేందుకే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. టీ-సాట్, లోకల్ టీవీల ద్వారా ఆన్ లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు సీఎం కేసీఆర్ ఈచ్ వన్ టీచ్ వన్ అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని, ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములై నిరక్షరాస్యత నిర్మూలనకు తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, సుమిత్ర, ఎస్ఎంసీ ఛైర్మెన్ నర్సిములు, శ్రీను, విద్యార్థులు ఉన్నారు.

## లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేసిన డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, జూలై26 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో భాగంగా సోమవారం మేడిపల్లి లోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేశారని తెలిపారు.ప్రజల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బచ్చా రాజు, కో ఆప్షన్ సభ్యుడు బొడిగె రాందాస్ గౌడ్, నాయకులు పాశం బుచ్చి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్ బ్యూరో26 జూలై ప్రజాపాలన : ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందిస్తున్నామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివరామ్ నగర్ కాలనీకి చెందిన 31వ వార్డు కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులు ఆగస్టు నెల నుంచే రేషన్ బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ పంపిణీ ప్రక్రియ విడుతల వారీగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



వికారాబాద్ బ్యూరో26 జూలై ప్రజాపాలన : వికారాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అశోక్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధారూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ పటిష్ఠతకు తన వంతు ముమ్మర ప్రయత్నం కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి, బాబా ఖాన్, రాజాపూర్ ఉప సర్పంచ్ ఆగమయ్య ముదిరాజ్ ధారూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం సతీమణి అకాల మరణం పట్ల సంతాపం తెలిపిన ఖమ్మం జిల్లా కాపు సంఘం



మధిర జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: మధిరమండల మర్లపాడు గ్రామంలో జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులుకాంగ్రెస్ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ గారి తల్లి అకాల మరణం పట్ల మున్నూరు కాపు సంఘం ఈ రోజున సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వారి కుటుంబం ఎల్లప్పుడు వెన్నుముక గా ఉండి ఎంతో సేవలు చేసిన నాయకురాలు అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు కొత్త సీతారాములు , ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు ఆళ్ల కృష్ణ ఆకుల గాంధీ, సెట్టి రంగరావు ,పసుపులేటి నాసరయ్య, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పసుపులేటి దేవేందర్, వాసంశెట్టి కోటేశ్వరరావు, కట్ల రంగారావు ,రామిశెట్టి మనోహర్ నాయుడు ,పెద్ద పోయిన దుర్గాప్రసాద్ ,నీలం వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్ ,పసుపులేటి శ్రీనివాసరావు, తాళ్లూరు హనుమంతరావు, జాబి శెట్టి కుటుంబరావు పులి బండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలం లోని అర్హులైన టువంటి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ



ఎర్రుపాలెం జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:అర్హులైన టువంటి వారికి రేషన్ కార్డులను సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క,లింగాల కమల్ రాజు గారి చేతుల మీదగా రేషన్ కార్డుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ మండలంలో 716 రేషన్ కార్డులు వచ్చాయని,ఇంకా మిగతా రేషన్ కార్డులను కూడా త్వరలో పంపిణీ జరుగుతుంది అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డ్ అప్లై చేసుకోవాలని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.నిత్యవసర సరుకులు ఏవైతే ఉన్నాయో అవి అన్ని సకాలంలో వచ్చేటట్లుగా చూస్తామని చెప్పారు.ఇప్పటివరకు రేషన్ బియ్యం ఒకటే ఇస్తున్నారని ఇకముందు అన్ని సరుకులు వచ్చే విధంగా చూస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో , వీఆర్వోలు,గ్రామ సర్పంచులు,మండల ఎంపిపి,రాజకీయ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## దళిత బంధువు కాదు హుజురాబాద్ ఎన్నికల బంధువు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కృష్ణారావు



మధిర జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎన్నికలప్పుడే పథకాలు గుర్తుకు వస్తాయని హుజురాబాద్ ఎన్నికలలో దళితుల ఓట్లు రాబట్టుకునేందుకు ఆ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు అమలు చేస్తున్నారని ఖమ్మం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల మీద ప్రేమ ఉన్నా మరియు వారి అభివృద్ధి కోసం అమలు చేస్తాం అన్నా ఈ పథకాన్ని రాష్ట్ర మంతటా ప్రతి గ్రామంలో ప్రతి దళిత కుటుంబానికి అమలు చేయాలని కుంచం కృష్ణా రావు డిమాండ్ చేశారు. ఒక్క హుజురాబాద్ అయితే ఉప ఎన్నికల కోసమే అన్నట్లుగా చూడాల్సి వస్తుందని మరియు దళితులను మోసం చేయడం అని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే దళితుడిని ముఖ్యమంత్రి చేయాలని మరియు దళిత కుటుంబాలకు మూడెకరాల భూమిని ఇవ్వాలని అదేవిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించాలని మరియు రాష్ట్రంలో %బా, దీజ% మరియు %బాజ% లలో ఉన్న అర్హులైన వారందరికీ జనబంధు ఏర్పాటుచేసి మరియు మహిళా బంధు కూడా అమలు చేసి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఖమ్మం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు డిమాండ్ చేశారు.

## కోతకు గురైన కల్లూరు లింక్ రోడ్డు



కోరుట్ల, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి):ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్లూరులోని లింక్ రోడ్డు కిలో మీటర్ మేర కోతకు గురై వ్యవసాయ పొలలో వరద ప్రవాహం ఎక్కువగా వెళ్ళడం ద్వారా పొలాలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కల్లూరు గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు కల్లూరు నుండి సాతారం మరియు గుండంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన లింకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రెండు కిలోమీటర్ వరకు ఉన్న మట్టి రోడ్డు మొత్తం వరద తాకిడికి కొట్టుకుపోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు.ఈ రోడ్డుకి ఆనుకుని ఉన్నా కల్లూరు గ్రామ పాల చెరువు క్రిందనున్న చిన్న తరహా మత్తడి ప్రక్కన చెరువు కట్ట తెగి చెరువు నుండి రైతులకు వెళ్లే ప్రధాన కాలువ చీలిపోయి పెద్ద వాగులో నీరు వృధాగా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.పంచాయతీ రాజ్ శాఖఅధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి మరమ్మతులు చేయాల్సిందిగా ,గ్రామ రైతులు, గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



– బి ఎస్ రాములు

సెల్: 8331966987

(ఇరవైవ భాగం)

చాలా మంది వర్గం ముఖ్యం అంటూ కులం, వర్గం చర్చలు చేస్తుంటారు. కుల సమస్య చర్చలో వర్గ దృక్పథం లేదని వాళ్ళు భావిస్తుంటారు. కులమా, వర్గమా అని చర్చలు చేసే వాళ్ళు గానీ, కుల వర్గ సమాజం అని మాట్లాడే వాళ్ళు గానీ వర్గం అనే పదం ఎలా రూపొందిందో, ఏ అర్థంలో వాడుతున్నారో తెలుసుకోవడం అవసరం.

కుల సమస్యను వ్యతిరేకించడానికి, దాని ప్రాధ్యానతను గుర్తించడానికి నిరాకరించే వాళ్ళు వర్గం అనే పదంతో దబాయిస్తుంటారు.

**మార్క్సిస్టు రాజకీయ అర్థ శాస్త్రంలో మౌలిక అంశాలు**

1. ఉత్పత్తి శక్తులు
2. ఉత్పత్తి సాధనాలు
3. ఉత్పత్తి సంబంధాలు
4. సైన్స్, టెక్నాలజీ అభివృద్ధి
5. శ్రమశక్తి
6. అదనపు విలువ
7. పంపిణి, ఆధిపత్యం (యాజమాన్యం)
8. పరాయీకరణ
9. దోపిడి
10. రాజ్యం

ఇవి మార్క్స్, ఏంగెల్స్‌లు పెట్టుబడిదారీ పారిశ్రామిక సమాజాల గురించి చేసిన విశ్లేషణలో రాసిన క్యాపిటల్ పెట్టుబడి గ్రంథంలో ఉపయోగించిన మౌలిక భావాలు, పదాలు. వీటి పరిణామంలో అంతిమంగా వర్గాలు ఎలా ఏర్పడు తున్నాయో వివరించారు. వర్గాలు ఏర్పడ్డం వల్ల వర్గ పోరాటం అవసరమని భావించారు. అందుకు అనేక రంగాల్లో గల వైరుధ్యాలను, విరుద్ధాంశాల మధ్య ఐక్యతను సమీకరించి తమ వాదానికి మద్దతు సమకూర్చారు. వర్గపోరాటం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు. లెనిన్ వైరుధ్యంలో ఐక్యత గురించి వైరుధ్యం యొక్క యూనివర్సిటాలిటీని ఇలా పేర్కొన్నారు.

1. గణితంలో +, –, డిఫరెన్షియల్, ఇంటగ్రెల్
2. మెకానిక్స్‌లో చర్య, ప్రతి చర్య
3. ఫిజిక్స్‌లో పాజిటివ్ విద్యుత్, నెగెటివ్ విద్యుత్
4. కెమిస్ట్రీలో అణువుల కలయిక, విచ్ఛిత్తి
5. సామాజిక శాస్త్రంలో వర్గ పోరాటం

పైన మొదటి నాలుగు అంశాల్లో రెండు విరుద్ధాంశాలను పేర్కొన్నారు. సామాజిక శాస్త్రంలో రెండు అంశాలను కాకుండా వర్గ పోరాటమని ఒకే అంశం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. మావో కూడా దీన్ని యధాతథం గానే పేర్కొన్నారు తప్ప రెండో అంశం వదిలేశారు.

వైరుధ్యంలో ఐక్యత, ఘర్షణ ఉంటాయి అని అంగీకరిస్తారు. ఆ ప్రకారంగా సామాజిక శాస్త్రంలో వర్గాల మధ్య ఐక్యత, వర్గాల మధ్య పోరాటం అనే రెండు అంశాలు ఉంటాయి. క్లాస్ స్ట్రగుల్, యూనిటీ ఆఫ్ క్లాసెస్ అనే రెండు ఉండాలి. ఇది ఆషామాషీగా వదిలేసిన రెండవ అంశం కాదు. చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్రే అని మార్క్సిస్టులు నిర్వచించారు. వర్గాల మధ్య ఐక్యత గురించి వారు ప్రాధాన్యత ఇవ్వలేదు. వర్గపోరాటం జరిగితేనే చరిత్ర. అనగా యుద్ధాలు, సంఘర్షణే చరిత్ర. మానవ సమాజ సహజీవనం చరిత్ర కాదు. ఇలా వారు సహజీవనం కోసం సాగే వర్గ పోరాటాలను ప్రధానం చేసి అంతిమ లక్ష్యమైన సహజీవనాన్ని, దాని ప్రాధాన్యతను వదిలేశారు. కార్మికులు, పారిశ్రామిక వేత్తలు, వర్గ పోరాటం చేసుకున్నప్పుడు కొన్ని ఒప్పందాలు జరుగుతాయి. ఆ ఒప్పందాల ప్రకారం పారిశ్రామిక వేత్తలతో కలిసి పని చేస్తుంటారు కార్మికులు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా ఇలాగే తమ డిమాండ్ల కోసం ఉద్యమిస్తారు. సమ్మెలు చేస్తారు. ఒప్పందాలు కుదురుతాయి.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## టియస్ యుటియఫ్ బోనకల్ మండల కమిటపాత జిల్లాల ప్రకారమే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి:టియస్ యుటియఫ్ డిమాండ్

బోనకల్లు జులై 26, ప్రజాపాలన ప్రతినిధి:ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ప్రస్తుతానికి పాత జిల్లాల ప్రాతిపదికన యాజమాన్యాల వారీగా నిర్వహించాలని టియస్ యుటియఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్. రామకృష్ణ డిమాండ్ చేశారు. టియస్ యుటియఫ్ మండల కమిటీ సమావేశం సోమవారం నాడు టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కంభం. రమేష్ అధ్యక్షతన బోనకల్ లో జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ అనేక పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని , ఆరేళ్ళ నుంచి పదోన్నతులు లేకపోవడంతో విద్యారంగం సంక్షోభంలో ఉందని , ఎనిమిది ఏండ్ల నుంచి అంతర్జిల్లా బదిలీలు చేపట్టకపోవడంతో భార్యాభర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సీలో పలు అసంబద్ధతలున్నాయని, మాస్టర్ స్కేలును సవరించి ఉపాధ్యాయులు అందరికీ న్యాయం చేయాలని, కెజిబివి సిబ్బందికి మినిమం టైంస్కేలు ఇవ్వాలని ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ క్లైములు, జిపిఎఫ్, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్మెంట్ , సిపియస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు తదితర క్లైములన్నీ ఆరు నెలలుగా ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని మండల అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. టివి పాఠాలు విద్యార్థులను ఆకట్టుకోవటం లేదని, ఆన్లైన్ విద్య అందరికీ అందుబాటులో లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్న విధంగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలతో పాఠశాలల్లో దశలవారీగా ప్రత్యక్ష బోధనను ప్రారంభించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో నాయకులు యంసిఆర్ చంద్రప్రసాద్, ఆలస్యం. పుల్లారావు,పి. సుశీల, , బి.ప్రీతమ్ , వి.గోపాల్ రావు,కె.రమేష్కె. సౌబాగ్యలక్ష్మి,కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## బీజేపీ దళిత మోర్చ అధ్వర్యంలో.. దళితులకు 5వేలు పెన్షన్ ఇవ్వాలని ఎం.అర్.ఓ కి వినతి




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లిలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర విభాగం పిలుపు మేరకు సోమవారం ఉదయం శేరిలింగంపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద " డప్పు–చెప్పు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. అనంతరం డప్పు చప్పుళ్లతో దరువు వేసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్ర దళిత మోర్చ అధికార ప్రతినిధి కాంచన కృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఈ పరిస్థితుల్లో దళిత డప్పు కళాకారులు, చెప్పులు కుట్టేవారు, కాటి కాపరులకు నెల నెలా రూ.5,000/– చొప్పున పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు ఎన్నికలప్పుడు మాత్రమే మన పాలకులకు 'దళిత బంధు'వులు గుర్తుకు వస్తారని విమర్శించారు. దళిత ముఖ్య మంత్రి ఎక్కడ అని, దళితులకు ఇస్తానన్న 3 ఎకరాల పొలం ఏది అని ప్రశ్నించారు. గత వారం వనపర్తి జిల్లాలోని గాంధీనగర్‌లో ఫీజులు కట్టలేక బీటెక్ విద్యార్థిని అయిన దళిత బిడ్డ లావణ్య ఆత్మహత్య వార్త విన్నామని, లక్షల్లో అప్పు చేసి మరీ అభివృద్ధి పనులు చేయించిన ఒక దళిత కౌన్సిలర్‌కు బిల్లులు రాక వేదన పడుతున్న వార్త నేటి మీడియాలో చూశామని, తెలంగాణలో దళితులకు జరుగుతున్న న్యాయం ఇదేనని, ఇక అల్పాదాయ వృత్తుల్లో ఉన్న దళిత కుటుంబాల పరిస్థితి మరింత దయనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ సమాజం భిన్న సంస్కృతుల సమాహారం, ఇందులో ప్రత్యేకించి దళిత సామాజిక వర్గం పాత్ర ఎంతో విశాలమైనది. ఈ సామాజికవర్గం లోని పలు కులాలవారు వివిధ వృత్తులను తరతరాలుగా అనుసరిస్తూ సమాజ మౌలిక అవసరాలను తీర్చడంలో ముందున్నారని, తెలంగాణలోని పరిస్థితులను గమనిస్తే, పోరాడి సాధించుకున్న మన ప్రత్యేక రాష్ట్రం లోని దళిత సామాజికవర్గాన్ని ఒక ఓటు బ్యాంక్‌గా మాత్రమే పాలకులు చూస్తున్నారు తప్ప దళితుల అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాదక్ష్యులు, పోరెడ్డి బుచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి గజ్జల యోగానంద్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, సుర్ణ శ్రీశైలం, మహిపాల్ రెడ్డి, రాహుల్, కే. ఎళ్లేష్ ఎన్. చంద్ర మోహన్, అనిల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, రాధ కృష్ణ యాదవ్, హనుమంతు, భారత్ రాజ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మహిళ నాయకులు పద్మ, భిమాని విజయ లక్ష్మి, బబ్లీ, అంజు మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలోని పలు డివిజన్‌ల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో దళిత సోదరులైన డప్పు కళాకారులు, చెప్పులు కుట్టేవారు, కాటి కాపరులు పాల్గొన్నారు.

## దళిత వృత్తిదారులకు హామీలు అమలు పరచాలి



ఇబ్రహీంపట్నం, జులై 26 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ఆర్డిఓ వెంకటాచారి వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో చెప్పులు కుట్టే వృత్తిదారులకు , డప్పు కొట్టే దళిత కళాకారులకు రూ.5,000 వేల పింఛన్ ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ దళిత మోర్చ ఆధ్వర్యంలో డిమాండ్ చేయుట గురించి.రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్నా.. క్షేత్రస్థాయిలో దళితులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు.తెలంగాణ నమూనా నాణేనికి మరోవైపులా ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడినే మొదటి ముఖ్యమంత్రిగా చేస్తానని, లేకపోతే తల నరుక్కుంటానని చెప్పిన తెరాస పార్టీ అధినేత తన మాట తప్పి దళితులను మాయ చేశారు. దళితులపైన వివక్ష వారికి సంబంధించిన హామీలు, పథకాలలో కూడా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ తుర్కయంజల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈ లేఖ ద్వారా మీ ముందుకి తీసుకువస్తున్నాము.అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమం ముసుగులో కొత్త రాష్ట్రంలోని ఈ ప్రభుత్వం తనదైన రీతిలో వనరుల దోపిడి, హక్కుల ఉల్లంఘన, వ్యవస్థల విధ్వంసాలకు పాల్పడింది. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారం అందుకున్న ముఖ్యమంత్రి రాజ్యాంగ నైతికతను మాత్రం వెయ్యి అడుగుల లోతులో బొంద పెట్టారు. మానిఫెస్టోల్లోని హామీలను అమలు చేయకపోవడమేగాక, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా పాలన చేయడం ద్వారా రాజ్యాంగ పరంగా అనైతికతకు కూడా పాల్పడుతున్నారు. ముఖ్యంగా మిగులు బడ్జెట్ కలిగిన అత్యంత సంపన్న రాష్ట్రమని చెప్పుకుని ఆ సంపద పంపిణీ మాత్రం సముచితంగా, అసమానతలు రూపుమాపే విధంగా చేయలేదు. ఈ ప్రభుత్వ హయాం లో సమాజంలోని అత్యంత బలహీనులైన, వెనుకకు నెట్టివేయబడిన వర్గాలు ముఖ్యంగా దళితులకు ప్రతీ సారి ఏదో ఒక పేరు పెట్టి అన్నీ ఇస్తామని చెప్పి ఏది అందించకుండా వారిని మోసం చేస్తూనే ఉంది. దళిత ప్రజలను మరియు దళిత మేధావులను తన రాజకీయ ఓటు బ్యాంకు కోసం వాడుకుంటూ.యావత్ దళిత జాతిని మోసం చేస్తున్న ఈ అధికార పార్టీకి ప్రజలు త్వరలోనే బుద్ది చెపుతారు.ఇక నైనా డప్పు కళాకారులకు మరియు చెప్పులు కట్టుకునే వృత్తి దారులకు కూడా నెలకు 5,000 రూపాయల పింఛను అందించే ప్రక్రియ వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని మీకు భారతీయ జనతా ఎస్సీ మోర్చా తుర్కయంజాల్ మున్సిపాలిటీ డిమాండ్ చేస్తూ , మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తూళ్ల నరసింహ గౌడ్ .రాష్ట్ర బీజేవైఎం ఫోటో కాల్ కన్వీనర్ నోముల కార్తీక్ . బిజెపి ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్. సీనియర్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంచనాని దాస్ .సీనియర్ నాయకుడు పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ .మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు మాలు శ్రీకాంత్ రెడ్డి .యంజాలా శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం నాయకులు మల్లెల ప్రేమ్సాయి .మల్లెల దేవేందర్ .బిజెపి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మైలారం బాబు. సురేందర్ గౌడ్ మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రజినీ రెడ్డి .బి సి మోర్చా అధ్యక్షుడు మోహన్ గౌడు. అజయ్ గౌడ్ తదితరుల్లు పాల్గొన్నారు

## మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పలువురుకి పరామర్శ



మధిర జులై 26, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం నిధానపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతమాల శ్రీనివాస్ చింతమాల కనకమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క, అనంతరం చింతమాల శ్రీనివాస్ కుటుంబాన్ని ఓదార్చి జరిగిన విషయాలను తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు చక్రి నిధానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధా శ్రీనివాస్ రెడ్డి షేక్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు ,

## రెండు వాహనాలు ఢీ.. ముగ్గురి మృతి ఒకరి పరిస్థితి విషమం



పరిగి 26 జూలై ప్రజా పాలన ప్రతినిధి :రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టిన ఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మన్నెగూడ దరణి కాటన్ మిల్ దగ్గర చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎదురుగా వెళ్తున్న క్వాలీస్ వాహనం ఎక్సల్ రాడ్ విరిగి పోవడంతో అక్కకడి నుంచి వస్తున్న సాంట్రో కారుపైకి దూసుకెళ్లడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందినట్లు ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృతులు మల్లికార్జున్ రెడ్డి, రాజ లక్ష్మీ ,దేవాన్ను రెడ్డిలుగా గుర్తించారు.

## పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపటమే లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం, కొండాపూర్ డివిజన్ లోని కొత్తగూడ గ్రామ కమ్యూనిటీ హాలు నందు అర్హులైన పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిని బాల సరోజ, తహశీల్దార్ వంశీ మోహన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్లు హైదర్ అలీ ఖాన్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను అర్హులైన పేద ప్రజలందరికి ఈ రోజు పంపిణి చెయ్యటం జరిగిందని, మన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అన్ని విధాలుగా కట్టుబడి ఉందని అన్నారు. మంజూరు అయిన కొత్త రేషన్ కార్డులను పేద ప్రజలకు పంపిణి చెయ్యటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం దిశగా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చటం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యటం జరిగిందని, ప్రతి సంక్షేమ పథకం పేద ప్రజలందరికి చివర వరకు అందేలా చర్యలు తీసుకోవటం వెనుక మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజులు బాటు కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను పంపిణి కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నీలం రవీందర్ ముదిరాజ్, కోమిరిశెట్టి సాయిబాబా, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అబ్బుల కృష్ణగౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ పేరుక రమేష్ పటేల్, సెక్రటరీ బలరాం యాదవ్, తెరాస సీనియర్ నాయకులు అన్నం శశిధర్ రెడ్డి, చాంద్ పాషా, జంగం గౌడ్, నరసింహ సాగర్, శ్రీనివాస్ చౌదరి, రాజు యా1దవ్, తిరుపతి యాదవ్, రవి గౌడ్, స్వామి సాగర్, రూప రెడ్డి, అడ్వకేట్ కృష్ణ వేణి, ప్రభాకర్, సత్యం గౌడ్, మంగమ్మ, గిరి గౌడ్, అబేద్ అలీ, మతిన్, ఉస్మాన్, ఎర్ర రాజు, రవి శంకర్ నాయక్, తాడెం మహేందర్, అశోక్ సాగర్, షేక్ రఫీ, నీలం లక్ష్మి నారాయణ, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, నీలం రామ్ ముదిరాజ్, కేశం కుమార్ ముదిరాజ్, మహ్మద్ ఖాసీం, హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టెక్నీషియన్ తో మొదలైన పీకే 'ఏకే' మూవీ



పవన్ కళ్యాణ్ నటిస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నాయి. ఆ రెండు సినిమాలు కూడా ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో పవన్ ఉన్నాడని వార్తలు వస్తున్నాయి. కరోనా వల్ల సెకండ్ వేవ్ కు కాస్త ముందే షూటింగ్ లకు పవన్ దూరం అయ్యాడు. ఈ నెల రెండవ వారంలో మళ్లీ షూటింగ్ కు జాయిన్ అవ్వాలని అనుకున్నాడు. అయితే దర్శకుడు సాగర్ చంద్ర మరియు సినిమాటోగ్రాఫర్ ప్రసాద్ మూరెళ్ల ల మద్య చిన్న విభేదాలు ఉన్నాయని.. దాంతో ఆయన సినిమా నుండి తప్పుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. ప్రసాద్ తప్పుకోవడంతో షూటింగ్ చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యింది. షూటింగ్ ను ఎట్టకేలకు కొత్త సినిమాటోగ్రాఫర్ తో పునః ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి.నేటి నుండి పవన్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్' రీమేక్ షూటింగ్ పునః ప్రారంభం అయ్యింది. రవి కే చంద్రన్ ఈ సినిమా కు కొత్త సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్నాడు. పవన్ కళ్యాణ్ పై గతంలో తెరకెక్కించిన కొన్ని సన్నివేశాలను మళ్లీ తెరకెక్కించేందుకు సిద్దం అయ్యారు అంటూ వార్తలు వచ్చాయి. ఆ విషయం పై చిత్ర యూనిట్ సభ్యుల నుండి ఎలాంటి క్లారిటీ లేదు. కొత్త టెక్నీషియన్ రాకతో షూటింగ్ మొదట రెండు మూడు రోజులు స్లోగా సాగుతుందని అంటున్నారు. షూటింగ్ పునః ప్రారంభించినట్లుగా చిత్ర టీమ్ క్లారిటీ ఇచ్చింది. హైదరాబాద్ లో పవన్ తో పాటు కీలక నటీ నటులు ఈ షూటింగ్ లో పాల్గొంటున్నట్లుగా సమాచారం అందుతోంది.ఈసినిమా షూటింగ్ ను వచ్చే నెలలో ముగించే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో హరి హర వీరమల్లు సినిమా ను పవన్ మొదలు పెట్టబోతున్నాడు. ఈ రెండు సినిమాలు కూడా షూటింగ్ ను ఈ ఏడాదిలో ముగించాలని చాలా బలంగా పవన్ కోరుకుంటున్నాడు. కరోనా సెకండ్ వేవ్ వల్ల అయ్యప్పనుమ్ కోషియుమ్ ఆలస్యం అవుతుంది. లేదంటే ఇప్పటికే షూటింగ్ ముగిసేది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సాగర్ చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా కు రచయితగా త్రివిక్రమ్ వ్యవహరిస్తున్న కారణంగా అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కిస్తాడా చూడాలి. ఇక క్రిష్ సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో తెల్సిందే.ఆ సినిమా ఛారిత్రాత్మక నేపథ్యం మూవీ అవ్వడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు అలాంటి నేపథ్యంలో సినిమా లు చేయలేదు. కనుక పవన్ కు ఆ నేపథ్యం ఎలా ఉంటుందా అంటూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇప్పటికే విడుదల అయిన ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కనుక సినిమా కూడా తప్పకుండా పవన్ కెరీర్ లో టాప్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సినిమాలు మాత్రమే కాకుండా పవన్ వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలను కూడా చేయబోతున్నాడు. రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా పవన్ మాత్రం వరుసగా సినిమాలను చేస్తూనే ఉంటాను అంటూ ఇటీవల ప్రకటించిన విషయం తెల్సిందే.

## మెగా రీమేక్ కి షెడ్యూల్ డేట్ ఫిక్స్ !

దర్శకుడు మోహన్ రాజా దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి 'లూసిఫర్' రీమేక్ చేయబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ రీమేక్ ను పట్టాలెక్కించేందుకు మెగాస్టార్ రెడీ అవుతున్నారు. కాగా ఈ సినిమా రెగ్యులర్ షెడ్యుల్ ను వచ్చే నెల ఆగస్టు 12 నుంచి స్టార్ట్ చేయనున్నారు. ఇప్పటికే మోహన్ రాజా ఈ సినిమా స్క్రిప్ట్ పూర్తి చేశారని.. మెగాస్టార్ కూడా స్క్రిప్ట్ విషయంలో పూర్తి సంతృప్తి చెందారని.. అందుకే ఈ సినిమాని లైన్ లో ముందుకు తీసుకువచ్చారట .

ఇక ఆగస్టు 12 నుండి జరగనున్న షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ సురేష్ సెల్వరాజన్ నేతృత్వంలో ఓ భారీ సెట్ ను కూడా నిర్మించారట. ఇప్పటికే ఈ సెట్ కి సంబంధించిన పనులు కూడా మొదలయ్యాయని తెలుస్తోంది. కాగా ఈ సినిమాలో హీరోయిజమ్ ఎలివేషన్స్ ఉన్న సీన్స్ మెయిన్ హైలైట్ గా ఉండేలా.. మెగా అభిమానులకు ఫుల్ జోష్ ని ఇచ్చేలా సినిమాని తెరకెక్కించాలని చూస్తున్నారు.అలాగే తెలుగు ఆడియన్స్ కోరుకునే ఎమోషన్స్ కి తగ్గట్టుగా లూసిఫెర్ స్క్రిప్ట్ లో మార్పులు చేశారట. 'లూసిఫర్'లో మంజు వార్యర్, హీరోకి చెల్లి పాత్రలో నటించింది. అయితే మంజు వార్యర్ పాత్రలోనే సుహాసిని కనిపించబోతుంది.




## సుధీర్ వర్మ 'మిడ్ నైట్ రన్నర్స్' రీమేక్ షూట్ లో రెజీనా - నివేదా..!



'స్వామిరారా' చిత్రంతో ఇండస్ట్రీకి పరిచయమైన టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్ వర్మ.. వైవిధ్యమైన కథలను తెరకెక్కిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. సరైన కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న సుధీర్ వర్మ.. కాస్త గ్యాప్ తీసుకుని ఇప్పుడు ఓ లేడీ ఓరియెంటెడ్ కొరియన్ యాక్షన్ కామెడీ రీమేక్ సినిమాతో రాబోతున్నారు.ఇది దక్షిణ కొరియా యాక్షన్-కామెడీ చిత్రం 'మిడ్ నైట్ రన్నర్స్' చిత్రానికి అధికారిక తెలుగు రీమేక్. దీనికి "శాకినీ - ఢాకినీ" అనే పేరు ప్రచారంలో ఉంది. సురేష్ ప్రొడక్షన్స్ - గురు ఫిల్మ్స్ మరియు క్రాస్ పిక్చర్స్ సంస్థకు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డి.సురేష్ బాబు - సునీత తాటి- హ్యాన్యూ థామస్ కిమ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. గతంలో వీరు కలిసి నిర్మించిన 'ఓ బేబీ' చిత్రం సూపర్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే.'మిడ్ నైట్ రన్నర్స్' రీమేక్ చిత్రంలో రెజీనా కాసాండ్రా - నివేదా థామస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం రెజీనా - నివేదా ఇద్దరూ తొలిసారిగా స్టంట్స్ చేయబోతున్నారు. 'ఓ బేబీ' ఒరిజినల్ వెర్షన్ 'మిస్ గ్రానీ' తరహాలోనే "మిడ్నైట్ రన్నర్స్" కథకి కూడా యూనివర్సల్ అప్పీల్ ఉందని.. తెలుగు ప్రేక్షకులను ఉత్సాహపరుస్తుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా మార్చిలో ఫస్ట్ షెడ్యూల్ షూట్ పూర్తి చేసుకుంది. లాక్ డౌన్ తర్వాత ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ ను తిరిగి ప్రారంభించారు. ఆగస్టు చివరి నాటికి చిత్రీకరణ మొత్తం కంప్లీట్ అవుతుందని మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రానికి రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. మైకీ మెక్కరీ సంగీతం సమకూరుస్తున్నారు. విప్లావ్ నిషాడమ్ ఎడిటింగ్ వర్క్ చేస్తుండగా.. గాంధీ నడికుడికర్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.



## నాని 'శ్యామ్ సింగ రాయ్' షూటింగ్ పూర్తి..!



నేచురల్ స్టార్ నాని హీరోగా దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం "శ్యామ్ సింగ రాయ్". కరోనా పరిస్థితుల అనంతరం ఇటీవలే షూటింగ్ తిరిగి ప్రారంభించిన మేకర్స్.. చిత్రీకరణ మొత్తం పూర్తి చేశారు. సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ లోకి అడుగుపెడుతున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించారు. కోవిడ్ -19 సెకండ్ వేవ్ ప్రభావం పడినా.. అకాల వర్షాలు భారీ గాలులు వచ్చి భారీ సెట్ ను దెబ్బతీసినా 'శ్యామ్ సింగ రాయ్' ను ఆపలేకపోయాయని పేర్కొన్నారు."శ్యామ్ సింగ రాయ్" చిత్రంలో సాయి పల్లవి - కృతి శెట్టి - మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇందులో నాని కొత్త మేకోవర్ లో కనిపిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన నాని - సాయి పల్లవి ఫస్ట్ లుక్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని అందించేలా సరికొత్త స్టోరీతో దర్శకుడు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. కలకత్తా బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా దీన్ని తీర్చిదిద్దుతున్నారని తెలుస్తోంది.నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 గా 'శ్యామ్ సింగ రాయ్' సినిమా రూపొందుతోంది. బడ్జెట్ లో ఎక్కడా రాజీ పడకుండా గ్రాండ్ స్కేల్ లో నిర్మాత వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ అయిన సందర్భంగా నిర్మాత చిత్ర బృందం మొత్తానికి కృతజ్ఞతలు తెలిపారు. 'శ్యామ్ సింగరాయ్' సినిమా రూపుదిద్దుకున్న తీరు పట్ల చాలా సంతోషంగా ఉంది. చాలా అడ్డంకులు ఎదురైనప్పటికీ.. మేము అంచనా అనుకున్న సమయానికి సినిమా షూటింగ్ పూర్తి చేయగలిగాం. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని అన్నారు.'శ్యామ్ సింగ రాయ్' చిత్రంలోని ముఖ్యమైన భాగాన్ని కలకత్తా లో చిత్రీకరించారు. బెంగాల్ సంస్కృతిని ప్రతిబింబించే భారీ ఆలయ సెట్ లో కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఈ సినిమాతో సంబంధం ఉన్న ప్రతి ఒక్క నటీనటులు మరియు సాంకేతిక నిపుణులకు ఇది చాలా ప్రత్యేకమైన చిత్రమని మేకర్స్ చెబుతున్నారు. నాని కెరీర్లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సత్యదేవ్ జంగా కథ అందించారు.మెలోడీ సాంగ్స్ స్పెషలిస్ట్ మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సాను జాన్ వర్గేష్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రవివర్మ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. 'శ్యామ్ సింగ రాయ్' చిత్రంలో జిషు సేన్ గుప్తా - రాహుల్ రవీంద్రన్ - మురళీ శర్మ - అభినవ్ గోమటం - లీలా శాంసన్ - మనీష్ వాద్వా - బారున్ చందా ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'పవన్, రానా' సినిమా షూట్ మొదలు !

'పవర్ స్టార్ పవన్ కళ్యాణ్' - రానా దగ్గుబాటి కలిసి నటిస్తున్న భారీ మల్టీ స్టారర్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్ రీమేక్' షూటింగ్ ఈ రోజు నుండి మొదలైంది. ఈ షూట్ లో పవన్ కళ్యాణ్ రానా కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. మలయాళంలో మల్టీస్టారర్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమాను తెలుగులో దర్శకుడు సాగర్ చంద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే స్క్రిప్ట్ లో కొన్ని మార్పులుచేశారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పాత్రలో కొన్ని మార్పులు చేశారట. అయితే, అయ్యప్పనుమ్ కోషియుమ్ సినిమాలో ఉన్న రెండు బలమైన పాత్రలలోని ఆ టెంపో ఎక్కడా తగ్గకుండా మార్పులు చేసినట్టు తెలుస్తోంది. పవన్ పాత్రను పెంచినా.. రానా చేస్తున్న పాత్రకు కూడా తగిన ఇంపార్టెన్స్ ను ఉండేలా మేకర్స్ స్క్రిప్ట్ ను డైజిన్ చేశారట.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989